సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యస్.మహేశ్వరరెడ్డి | శనివారం 22 ఫిబ్రవరి, 2025 | సంపుటి : 04 / సంచిక : 21/ పేజీలు : 8 / వెల : రూ.5/-




పిల్లలను తెలివిగా పెంచడం ఎలా..?



ఏపీ విజ్ఞప్తి.. కేఆర్ఎంబీ ప్రత్యేక సమావేశం వాయిదా

2



మోదీజీ.. అది వ్యక్తిగత

## అంశం కాదు

: రాహుల్ గాంధీ

అదానీ గ్రూప్‌పై అమెరికాలో కేసు గురించి ప్రధాని మోదీ ఇచ్చిన సమాధానాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుపట్టారు.

### పదేళ్ల పాలనపై.. కేసీఆర్, కిషన్‌రెడ్డి...

# చర్చకు సిద్ధమా?



గత పాలకులు పాలమూరు జిల్లాను పట్టించుకోలేదని సీఎం రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం

- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి
- “పదేళ్ల పాటు ఏగ్రామంలో పేదలకు ప్రభుత్వ ఇళ్లు దక్కలేదు
- ఇప్పుడు ప్రజా ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించింది
- పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదు
- తెలంగాణ సాధించుకున్న తర్వాత కూడా ఈ జిల్లాకు న్యాయం జరగలేదు
- గతంలో కొందరు సీఎంలు పాలమూరు పేరు చెప్పి రాజకీయం చేశారు
- పదేళ్లలో ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే ఇవాళ చంద్రబాబుతో పంచాయితీ ఉండేది కాదు
- నా మీద పగతో మక్తల్-నారాయణపేట-కొడంగల్ ప్రాజెక్టును పక్కన పడేశారు
- గత పదేళ్ల పాలనపై చర్చిద్దాం.. చర్చలో ఓడితే ముక్కు నేలకు రాస్తా...
- పదేళ్లలో ఏమీ చేయని వాళ్లు ఏడాదిలోనే కాంగ్రెస్ ఏమీ చేయలేదని అంటున్నారు
- పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులు, పరిశ్రమలను అడ్డుకోవాలని కుట్రలు చేస్తున్నారు
- మోసగాళ్ల మాటలు విని భూసేకరణను అడ్డుకోవద్దు
- భూమి కోల్పోయిన వారికి మంచి పరిహారం ఇచ్చి న్యాయం చేసే బాధ్యత నాది
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

..2వ పేజీలో

గత పాలకులు పాలమూరు జిల్లాను పట్టించుకోలేదని సీఎం రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నారాయణపేటలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు.

**నారాయణపేట:** గత పాలకులు పాలమూరు జిల్లాను పట్టించుకోలేదని సీఎం రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నారాయణపేటలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. “పదేళ్ల పాటు ఏగ్రామంలో పేదలకు ప్రభుత్వ ఇళ్లు దక్కలేదు. ఇప్పుడు ప్రజా ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించింది. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదు. అంతకు ముందు ఎంపీగా గెలిపిస్తే.. ఏ నాడూ పాలమూరు గురించి పార్లమెంట్‌లో ప్రస్తావించలేదు. తెలంగాణ సాధించుకున్న తర్వాత కూడా ఈ జిల్లాకు న్యాయం జరగలేదు. గతంలో కొందరు సీఎంలు పాలమూరు పేరు చెప్పి రాజకీయం చేశారు కానీ, జిల్లాకు చేసిందేమీ లేదు. భీమ, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, సంగంబండం, కల్వకుర్తి ప్రాజెక్టుల పదేళ్లలో ఎందుకు

### ప్రతి జిల్లాలో మహిళా సమాఖ్యలకు

# పెట్రోల్ బంకులు..!!

మహిళా సమాఖ్య సభ్యులకు ఏడాదికి రెండు చీరలు అందజేస్తాం

- రాష్ట్రవ్యాప్తంగా మహిళా సమాఖ్యలో మొత్తం 67లక్షల మంది ఉన్నారు
- ఈ సభ్యులకు ఇకపై రూ. 1000 కోట్ల ఖర్చుతో ఏడాదికి రెండు మంచి చీరలు ఇస్తాం
- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం
- మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించుకునేందుకు ఏర్పాట్లు చేశాం
- వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంటును మహిళలు నిర్వహించబోతున్నారు
- గ్రామాల్లో స్కూళ్ల నిర్వహణ బాగుండేలా మహిళలు చర్యలు తీసుకోవాలి
- ఉపాధ్యాయులు, వసతులు సరిగా లేకపోయినా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లండి
- నిధులు నేనిస్తా.. నిర్వహణ మీ చేతుల్లో ఉంటుంది
- గుడిని ఎంత పవిత్రంగా నిర్వహిస్తున్నామో బడి కూడా అలాగే నిర్వహించాలి
- తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి

..2వ పేజీలో

మహిళా సమాఖ్య సభ్యులకు ఏడాదికి రెండు చీరలు అందజేస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. నారాయణపేట జిల్లా పర్యటనలో భాగంగా అప్పక్‌పల్లెలో మహిళా సమాఖ్య పెట్రోల్ బంక్‌ను సీఎం ప్రారంభించారు. అనంతరం మహిళలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. “రాష్ట్రవ్యాప్తంగా మహిళా సమాఖ్యలో మొత్తం 67లక్షల మంది ఉన్నారు. ఈ సభ్యులకు ఇకపై రూ. 1000 కోట్ల ఖర్చుతో ఏడాదికి రెండు మంచి చీరలు ఇస్తాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం. శిల్పారామం వద్ద మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించుకునేందుకు ఏర్పాట్లు



చేశాం. వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంటును మహిళలు నిర్వహించబోతున్నారు. తొలుత ప్రతి జిల్లాలో ఒక



కుంభమేళాలో పవన్

## పుణ్యస్నానం..

ఫొటోల మార్ఫింగ్‌పై కేసు నమోదు

- పవన్ ఫొటోలను మార్ఫింగ్ చేసి
- అభ్యంతరంగా పెడుతున్నారు
- కుంభమేళాలో పవిత్ర స్నానం
- అనంతరం హారతిస్తున్న పవన్‌కల్యాణ్

**నరసరావుపేట:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఫొటోల మార్ఫింగ్‌పై జనసేన కార్యకర్తలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇటీవల కుంభమేళాలో పవన్ పవిత్ర స్నానం చేశారు. దానికి సంబంధించిన ఫొటోలను కొందరు మార్ఫింగ్ చేసి ‘జగనన్న సైన్యం’ పేరిట ఉన్న సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేశారు. పవన్ ఫొటోలను మార్ఫింగ్ చేసి అభ్యంతరంగా పెడుతున్నారంటూ జనసేన కార్యకర్తలు నరసరావుపేట వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు.

### చేనేత వస్త్రాల విక్రయానికి ఏపీ- తమిళనాడు మధ్య...

# కీలక ఒప్పందం..!!

ఈ ఏడాది రూ.9.20 కోట్ల మేర వస్త్రాలు విక్రయాలు చేయాలని నిర్ణయం

- తమిళనాడుకు చెందిన చేనేత వస్త్రాలను ఆప్కో సహా ఇతర వ్యాపార సంస్థల్లో విక్రయం
- త్వరలో మిగిలిన రాష్ట్రాలకు చెందిన చేనేత సంస్థలతోనూ ఒప్పందం చేసుకోవాలి



చేనేత వస్త్రాల విక్రయానికి ఆంధ్రప్రదేశ్, తమిళనాడుకు చెందిన ఆప్కో, కో ఆప్టెక్స్ సంస్థల మధ్య ఒప్పందం కుదిరింది.

**విజయవాడ:** చేనేత వస్త్రాల విక్రయానికి ఆంధ్రప్రదేశ్, తమిళనాడుకు చెందిన ఆప్కో, కో ఆప్టెక్స్ సంస్థల మధ్య ఒప్పందం కుదిరింది. ఈ ఏడాది రూ.9.20 కోట్ల మేర వస్త్రాలు విక్రయాలు చేయాలని ఆప్కో, కో ఆప్టెక్స్ నిర్ణయించాయి. ఈ మేరకు విజయవాడలో బయ్యర్, సెల్లార్ మీట్‌లో రెండు రాష్ట్రాల చేనేత, జౌళి శాఖల మంత్రులు ఎస్.సవిత, ఆర్.గాంధీ సమక్షంలో రెండు సంస్థలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. రాష్ట్రంలోని చేనేత వస్త్రాలకు మార్కెట్ విస్తరణలో భాగంగా తమిళనాడుకు చెందిన కో ఆప్టెక్స్‌తో ఆప్కో ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందంతో తమిళనాడుకు చెందిన చేనేత వస్త్రాలను ఆప్కో సహా ఇతర వ్యాపార సంస్థల్లో విక్రయిస్తారు. ఏపీకి చెందిన చేనేత వస్త్రాలను కో ఆప్టెక్స్ షోరూమ్‌లతో పాటు తమిళనాడు వ్యాప్తంగా ఉన్న పలు వస్త్ర దుకాణాల్లో విక్రయించనున్నారు. త్వరలో మిగిలిన రాష్ట్రాలకు చెందిన చేనేత సంస్థలతోనూ ఒప్పందం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.

సూర్య
శనివారం 22 ఫిబ్రవరి, 2025

# ఏపీ విజ్ఞప్తి.. కేఆర్ఎంబీ ప్రత్యేక సమావేశం వాయిదా

**హైదరాబాద్:** కృష్ణానదీ యాజమాన్య బోర్డు అత్యవసరంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశం ఈ నెల 24కు వాయిదా పడింది. ప్రస్తుత నీటి సంవత్సరంలో మిగిలిన కాలానికి రెండు రాష్ట్రాలకు నీటి వాటాలు, ఇతర అంశాలపై చర్చించేందుకు ఇవాళ కేఆర్ఎంబీ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, తెలంగాణ నీటిపారుదల ముఖ్య కార్యదర్శితో కృష్ణాబోర్డు ఛైర్మన్ అతుల్ జైన్ మధ్యాహ్నం సమావేశం కావాల్సి ఉంది. అయితే తనకు ముందుగానే నిర్ణయించిన ముఖ్యమైన




కార్యక్రమాలు ఉన్నందువల్ల ఇవాళ్టి సమావేశానికి హాజరు కాలేకపోతున్నానని, సమావేశాన్ని సోమవారానికి వాయిదా వేయాలని ఏపీ స్పెషల్ సీఎస్.. బోర్డుకు విజ్ఞప్తి చేశారు. దీంతో ప్రత్యేక సమావేశాన్ని కేఆర్ఎంబీ సోమవారానికి వాయిదా వేసింది. సోమవారం మధ్యాహ్నం మూడున్నర గంటలకు హైదరాబాద్ జలసౌధలో సమావేశం జరగనుంది. ఈ మేరకు రెండు రాష్ట్రాలకు కృష్ణా బోర్డు సమాచారం పంపించింది.

## పదేళ్ల పాలనపై.. కేసీఆర్, కిషన్‌రెడ్డి

# చర్చకు సిద్ధమా?

**(మొదటిపేజి తరువాయి)** పూర్తి చేయలేదు. పదేళ్లలో పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే ఇవాళ చంద్రబాబుతో పంచాయితీ ఉండేది కాదు. వైఎస్ఆర్, జగన్ పోతిరెడ్డిపాడు ద్వారా కృష్ణా నీళ్లు రాయలసీమకు తరలించుకుపోతుంటే కేసీఆర్ నోరెత్తలేదు. నా మీద పగతో మక్తల్–నారాయణపేట–కొడంగల్ ప్రాజెక్టును పక్కన పడేశారు. ప్రజా పాలన సరిగా లేదని విమర్శలు చేస్తున్నారు. పదేళ్లు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నారు, 12 ఏళ్ల నుంచి మోదీ ప్రధానిగా ఉన్నారు, 12 నెలలుగా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అధికారంలో ఉంది. ప్రతిపక్ష నేతగా కేసీఆర్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి చర్చకు వస్తే ముఖ్యమంత్రిగా నేను సిద్ధం. గత పదేళ్ల పాలనపై చర్చిద్దాం.. చర్చలో ఓడితే ముక్కు నేలకు రాస్తా. పదేళ్లలో ఏమీ చేయని వాళ్లు ఏడాదిలోనే కాంగ్రెస్ ఏమీ చేయలేదని అంటున్నారు. పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులు, పరిశ్రమలను అడ్డుకోవాలని కుట్రలు చేస్తున్నారు. మోసగాళ్ల మాటలు విని భూసేకరణను అడ్డుకోవద్దు. భూమి కోల్పోయిన వారికి మంచి పరిహారం ఇచ్చి న్యాయం చేసే బాధ్యత నాది" అని సీఎం అన్నారు.

## ప్రతి జిల్లాలో మహిళా సమాఖ్యలకు పెట్రోల్ బంకులు: సీఎం రేవంత్‌రెడ్డి



**(మొదటిపేజి తరువాయి)** చోట ప్రభుత్వ భూముల్లో మహిళా సమాఖ్యలకు పెట్రోల్ బంకులు ఏర్పాటు చేస్తాం. ఆ తర్వాత అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక్కటైనా ఉండేలా చర్యలు తీసుకుంటాం. గ్రామాల్లో స్కూళ్ల నిర్వహణ బాగుండేలా మహిళలు చర్యలు తీసుకోవాలి. ఉపాధ్యాయులు లేకపోయినా, వసతులు సరిగా లేకపోయినా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లండి. నిధులు నేనిస్తా.. నిర్వహణ మీ చేతుల్లో ఉంటుంది. నిధులు ఇచ్చినా నిర్వహణ బాగాలేకపోతే ప్రయోజనం ఉండదు. గుడిని ఎంత పవిత్రంగా నిర్వహిస్తున్నామో బడి కూడా అలాగే నిర్వహించాలి" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## కీళ్ల నొప్పులు వేధిస్తున్నాయా?

**పాలలో ఈ పొడి కలిపి తాగితే..**


ఇది వివిధ ఆరోగ్య సమస్యలకు చికిత్స చేయడానికి ఉపయోగించబడుతుంది. మునగ ఆకుల్లో ప్రోటీన్, ఐరన్, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం అధికంగా ఉంటాయి. అదనంగా ఇందులో ఫైబర్, విటమిన్లు కూడా పుష్కలంగా ఉంటాయి. మునగ ఆకులు పొడిచేసుకొని పాలలో కలిపి తాగడం వల్ల, పలు ఆరోగ్య సమస్యలనుంచి ఉపశమనం లభిస్తుందంటున్నారు ఆరోగ్య నిపుణులు. మునగ ఆకులతో తయారు చేసిన పొడిని తినడం వల్ల జీవక్రియ మెరుగుపడుతుంది, జీర్ణవ్యవస్థకు మేలు చేస్తుంది. ముఖ్యంగా మునగ ఆకుల పొడిని పాలల్లో కలిపి తాగడం వల్ల ఎముకలు బలపడతాయి. ఇందులో ఉండే కాల్షియం, మెగ్నీషియం ఎముకలను బలోపేతం చేస్తాయి. ప్రతి రోజూ సాయంత్రం టీకి బదులుగా పాలలో మునగ పొడి కలిపి తాగడం వల్ల ఎముకలు, కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. బరువు తగ్గాలనుకునేవారికి మునగపొడి మంచి ఆప్షన్ అని చెప్పవచ్చు. మునగపొడిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. డయాబెటిస్‌తో బాధపడేవారు కూడా మునగ పొడిని తీసుకోవడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ పొడి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఈ పొడిని ప్రతి ఉదయం లేదా సాయంత్రం గోరువెచ్చని పాలు లేదా నీళ్లలో కలిపి తాగాలి. రోగనిరోధక శక్తిని పెంచడానికి మునగ పొడిని ఆహారంలో తీసుకోవచ్చు

## మానవరహిత యుద్ధానికి సిద్ధమైన చైనా..

**కదనరంగంలో చుక్కలు చూపించిన రోబో డాగ్..!**

**బ్రహ్మ ఓ బొమ్మను చేసి దానికి ప్రాణం పోస్తే మనిషి అవుతాడంటారు. కానీ, ఇక్కడ మనిషి బ్రహ్మగా మారిపోయాడు. కృత్రిమ మేథస్సు సృష్టించి.. మనిషిలాంటి మనిషిని తయారు చేస్తున్నాడు. దానికీ భవిష్యత్తు ఇస్తున్నాడు. పొరుగున ఉన్న మరో ముందడుగు వేసింది. ఏకంగా సైన్యంలోకి తీసుకువచ్చింది. చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ న్యూక్లియర్, బయోలాజికల్ అండ్ కెమికల్ డిఫెన్స్ డ్రిల్‌లో UAVలు, రోబోటిక్ డాగ్‌లను ప్రదర్శించారు. ప్రస్తుతం అందరి దృష్టి ఇలాంటి రోబోటిక్ కుక్కలపై పడింది.**

యుద్ధం గెలవడానికి వ్యూహం అవసరం. యుద్ధం చెయ్యడానికి ఆయుధం అవసరం ! వ్యూహం, ఆయుధం పక్కాగా ఉంటే. ఎంతటి బలమైన శత్రువైనా మట్టి కరవాల్సిందే..!



అందుకే.. ప్రపంచ దేశాలు అత్యాధునిక ఆయుధాలను సమకూర్చుకుంటున్నాయి. ఇదే క్రమంలో.. భవిష్యత్తు యుద్ధాలకు.. రోబో సైన్యాన్ని రంగంలోకి దించుతున్నాయి..! మనిషి సృష్టించిన అద్భుతం రోబో..! కృత్రిమ మేథస్సు సృష్టించి.. రోబో డాగ్ వెపన్‌ను తయారు చేశాడు. మనిషి అవసరాల కోసం కదిలే మెషిన్ గన్ రూపొందించాడు. మనిషి చెప్పు చేతల్లోనే నడుస్తున్నాయి. ఈ క్రమంలో చైనా రూపొదించిన రోబో డాగ్, డ్రోన్ మధ్య పోరాట వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఇప్పుడు చైనా సైన్యం చేసిన విన్యాసాలు దానికి మరింత ఊతం ఇచ్చాయి. గురువారం(ఫిబ్రవరి20) చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ న్యూక్లియర్, బయోలాజికల్ అండ్ కెమికల్ (NBC) డిఫెన్స్ డ్రిల్‌లో UAVలు, రోబోటిక్ డాగ్‌లను ప్రదర్శించారు. చైనా ఇప్పుడు ఇలాంటి రోబోటిక్ కుక్కలపై దృష్టి సారించింది. రక్షణ రంగంలో ముందుకు సాగడంతో పాటు సైన్యాన్ని బలోపేతం చేసే దిశగా దీనిని ఒక పెద్ద అడుగుగా అభివర్ణిస్తున్నారు. రోబోటిక్ డాగ్‌లు శత్రువులను ఎదుర్కోవడానికి వ్యూహాన్ని మెరుగుపరుస్తాయి. సైనికుల బలిదాన ప్రమాదాన్ని తగ్గిస్తాయి. గత సంవత్సరం కూడా, చైనా తన సైన్యంలో భాగమైన రోబోటిక్ కుక్క లక్షణాలను పరిచయం చేసింది. అవి ఎలా పనిచేస్తాయో తెలుసా, చైనీయులకు ఎన్ని రకాల రోబోటిక్ కుక్కలు ఉన్నాయి. వాటి లక్షణాలు ఏమిటి? తెలుసుకుందాం..! గత సంవత్సరం, చైనా, కంబోడియా మధ్య ఉమ్మడి సైనిక విన్యాసాల వీడియో విడుదలైంది. రోబో డాగ్ సామర్థ్యాలను వీడియోలో చూపించారు. సరళంగా చెప్పాలంటే, శత్రువుల ఇళ్లలోకి ప్రవేశించి వారిపై దాడి చేయగల సైనికులకు ప్రత్యామ్నాయంగా రోబోట్ కుక్కలను తయారు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. నష్టం జరిగితే తక్కువగా ఉంటుంది. చైనా ఇప్పుడు టెక్నాలజీ సహాయంతో తన సైన్యాన్ని బలోపేతం చేసుకుంటోంది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన మానవరహిత వైమానిక వాహనాలు, రోబోట్ కుక్కలు దీనికి ఉదాహరణలు. చైనా రోబో కుక్కలు నడవగలవు. పరుగెత్తవచ్చు. దూకవచ్చు, అడుగడుగునా అడుగులు వేయవచ్చు. అవసరమైనప్పుడు దూకవచ్చు కూడా. అవి అస్సాల్ట్ రైఫిళ్లను కూడా సమర్థవంతంగా నిర్వహిస్తారు. చైనా సైన్యంలో రెండు రకాల రోబో కుక్కలు ఉన్నాయి. మొదటి కుక్క మరింత శక్తివంతమైనది. దీనికి అస్సాల్ట్ రైఫిల్ అమర్చారు. 50 కిలోల బరువున్న ఈ కుక్క తన లక్ష్యాన్ని ట్రాక్ చేస్తున్నప్పుడు తన దిశను కూడా మార్చుకుంటుంది. దాని లక్ష్యం దాని స్థానాన్ని మారుస్తుందని అనుకుందాం. అప్పుడు అది తన స్థానాన్ని మార్చుకుంటూనే తన లక్ష్యాన్ని గురి చూస్తుంది. రెండవ రోబో కుక్క బరువు 15 కిలోలు. దీనిని శత్రువుపై నిఘా పెట్టడానికి, కొన్ని నిర్దిష్ట విషయాలను గుర్తించడానికి ఉపయోగించవచ్చు. ప్రత్యేకత ఏమిటంటే రెండూ 4D వైడ్ యాంగిల్ పర్సెప్షన్ సిస్టమ్‌తో పనిచేస్తాయి. అవి పరిస్థితిని బట్టి తమ కదలికలను కూడా మార్చుకుంటాయి. ఈ రోబోటిక్ కుక్కలను చైనీస్ స్టార్టప్ కంపెనీ యూనిట్రీ రోబోటిక్స్ అభివృద్ధి చేసిందని అనేక మీడియా నివేదికలలో పేర్కొన్నారు. అయితే, ఆ కంపెనీ దానిని చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీకి సరఫరా చేయడానికి నిరాకరించింది. ఈ రోబోటిక్ కుక్కలను ఎక్కడి నుండి తీసుకువస్తున్నారో చైనా సైన్యం కూడా స్పష్టం చేయలేదు. గత సంవత్సరం గోల్డెన్ డ్రాగన్ 2024 వ్యాయామంలో కూడా వీటిని ప్రదర్శించారు. ఈ సైనిక విన్యాసాలను చైనా, కంబోడియా సంయుక్తంగా 2024 మే 16 నుండి 30 వరకు నిర్వహించాయి. ఈ శిక్షణలో, చైనా సైన్యం తన బలాన్ని ప్రదర్శించింది. భూమిపై, ఆకాశంలో తన ఆధునిక ఆయుధాలను మోహరించింది. ఇప్పుడు మరోసారి చైనా రోబోటిక్ కుక్క వార్తల్లో నిలిచింది. గత నెలలో వైరల్ అయిన ఒక వీడియోలో, కుక్క డ్రోన్‌ను లక్ష్యంగా చేసుకుని దాడి చేస్తున్నట్లు కనిపించింది. ఈ వీడియోపై నెటిజన్లు రకరకాలుగా కామెంట్స్ చేస్తున్నారు.

# మోదీజీ.. అది వ్యక్తిగత అంశం కాదు: రాహుల్ గాంధీ

**అదానీ గ్రూప్‌పై అమెరికాలో కేసు గురించి ప్రధాని మోదీ ఇచ్చిన సమాధానాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుపట్టారు.**

అమెరికాలో విలేకరుల సమావేశంలో అదానీ గురించి అడిగిన ప్రశ్నకు ప్రధాని మోదీ ఇచ్చిన సమాధానాన్ని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మరోసారి తప్పుపట్టారు. "నరేంద్రమోదీజీ.. అది వ్యక్తిగత అంశం కాదు. అది దేశప్రయోజనాలకు సంబంధించిన విషయం" అని ఉత్తర్‌ప్రదేశ్‌లోని సొంత నియోజకవర్గం రాయ్‌బరేలీలో జరిగిన కార్యక్రమంలో రాహుల్ విమర్శించారు. ఇటీవల ప్రధాని మోదీ అగ్రరాజ్యంలో పర్యటించిన సంగతి తెలిసిందే. అదానీ గ్రూప్‌పై అమెరికాలో పెట్టిన కేసు గురించి ట్రంప్‌తో భేటీ సమయంలో చర్చకు వచ్చిందా..? అని మీడియా సమావేశంలో మోదీకి ప్రశ్న ఎదురైంది. "భారత్ ఓ ప్రజాస్వామ్య దేశం. వసుధైక కుటుంబం అనేది మా సంస్కృతి. ప్రపంచం మొత్తం మా కుటుంబం అనుకొంటాం. ప్రతి భారతీయుడిని మావాడిగానే భావిస్తాం. ఇద్దరు దేశాధినేతలు ఎప్పుడూ వ్యక్తిగత స్థాయి అంశాలను చర్చించరు" అని ప్రధాని వెల్లడించారు. ఈ సమాధానాన్ని రాహుల్ గతంలోనూ విమర్శించారు. "ఈ విషయం గురించి దేశంలో ఎవరైనా ప్రశ్నిస్తే మౌనం దాల్చే ప్రధానమంత్రి.. అదే ప్రశ్నను విదేశాల్లో ఎవరైనా అడిగితే అది వ్యక్తిగత విషయమని



బదులిస్తారు" అని ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 20 ఏళ్లలో 2 బిలియన్ డాలర్ల లాభాన్ని పొందేలా అధిక ధరకు సౌర విద్యుత్‌ను కొనుగోలు చేసేలా ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన 'ఉన్నత స్థాయి' వర్గాలకు లంచాలు ఇచ్చినట్లు ఎఫ్‌సీపీఏ కింద పలువురిపై అమెరికాలో కేసులు నమోదు చేశారు. ఆ నిధులను అమెరికాలో పెట్టుబడి కింద అదానీ గ్రూప్ సమీకరించడమే అక్కడ కేసు నమోదుకు కారణం. సౌర విద్యుత్ విక్రయ కాంట్రాక్టుల్లో అనుకూల షరతులు అమలుచేసేందుకు అదానీ గ్రూప్ 250 మిలియన్ డాలర్ల (రూ.2029 కోట్లు) మేర లంచాలు ఇచ్చారన్నది ఆరోపణ. ఇటీవల వ్యాపారాల్లో కొనసాగడానికి, ప్రాజెక్టులు దక్కించుకోవడానికి విదేశీ ప్రభుత్వాలు, అధికారులకు లంచం ఇచ్చే అమెరికా కంపెనీలు, విదేశీ సంస్థలపై చర్యలు తీసుకొనే 1977 ఫారిన్ కరప్ట్ ప్రాక్టీసెస్ యాక్ట్(ఎఫ్‌సీపీఏ) అమలును నిలిపేస్తూ ట్రంప్ సంతకాలు చేసి, యూఎస్ అటార్నీ జనరల్ పామ్ బోండికి ఆదేశాలు జారీ చేయడంతో అదానీ గ్రూప్‌నకు ఊరట లభించింది.

# పిల్లలను తెలివిగా పెంచడం ఎలా..?

**తల్లిదండ్రులు పాటించాల్సిన స్మార్ట్ టిప్స్..!**

**పిల్లలు మన భవిష్యత్తు. వారిని తెలివిగా, ఆరోగ్యంగా, సంతోషంగా పెంచడం ప్రతి తల్లిదండ్రి లక్ష్యం. పిల్లలు బుద్ధిమంతులుగా, ఆరోగ్యంగా, సంతోషంగా పెరగాలంటే సరైన మార్గదర్శకత్వం, ఆచరణ అవసరం. పిల్లలకు చిన్నప్పటి నుంచే చదవాలనే అలవాటు పెట్టడం, ప్రశ్నలకు సమాధానం చెప్పడం, విద్యకు సంబంధించిన ఆటలను ప్రోత్సహించడం చాలా ముఖ్యం.**



సృజనాత్మకతను పెంపొందించే కార్యక్రమాలు, సమతుల్య పోషకాహారం, మంచి నిద్ర అలవాట్లు పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి అవసరం. మొబైల్ వాడకాన్ని తగ్గించి వారితో మాట్లాడడం, ప్రేమ, ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచవచ్చు. ఈసూచనలను పాటించడం ద్వారా పిల్లలను తెలివిగా సంస్కారవంతంగా తీర్చిదిద్దవచ్చు.

**చదువు...** పిల్లలకు చదివే అలవాటును చిన్నప్పటి నుంచే అలవాటు చేయాలి. పుస్తకాలు జ్ఞానాన్ని పెంచడమే కాకుండా ఊహాశక్తిని, సృజనాత్మకతను, విమర్శనాత్మక ఆలోచనలను కూడా అభివృద్ధి చేస్తాయి. పిల్లల వయసుకు తగిన పుస్తకాలను ఎంపిక చేసి, వారితో కలిసి చదవండి. చదవడం పట్ల వారికి ఆసక్తి కలిగేలా ప్రోత్సహించండి. గ్రంథాలయాలకు తీసుకెళ్లడం, పుస్తక పఠనం గురించి చర్చించడం వంటివి పిల్లల్లో చదవాలనే ఆసక్తిని పెంచుతాయి.

**కొత్త విషయాలు..** పిల్లల్లో కొత్త విషయాలు తెలుసుకోవాలనే ఆసక్తిని పెంచడం చాలా ముఖ్యం. వారి ప్రశ్నలకు ఓపికగా సమాధానం చెప్పండి. వారిని చుట్టూ ఉన్న ప్రపంచాన్ని గమనించమని, అర్థం చేసుకోవాలని ప్రోత్సహించండి. పిల్లలకు సమస్య పరిష్కార నైపుణ్యాలను నేర్పించండి. దీనివల్ల వారు తమ సమస్యలను స్వయంగా పరిష్కరించుకునే సామర్థ్యాన్ని పొందుతారు.

**గేమ్స్...** ఆటలు పిల్లల ఎదుగుదలలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. విద్యా ఆటలు పిల్లల తార్కిక సామర్థ్యాలను, సమస్య పరిష్కార నైపుణ్యాలను, జ్ఞాపకశక్తిని అభివృద్ధి చేయడానికి సహాయపడతాయి. బోర్డ్ గేమ్‌లు, పజిల్స్, బ్లాక్స్ వంటి ఆటలు పిల్లలకు చాలా ఉపయోగకరంగా ఉంటాయి.

**క్రియేటివిటీ...** పిల్లల సృజనాత్మకతను వెలికి తీయడానికి వారికి అవకాశం ఇవ్వాలి. వారిని బొమ్మలు వేయడం, రంగులు వేయడం, పాటలు పాడటం, కథలు రాయడం వంటి కార్యకలాపాలలో పాల్గొనేలా ప్రోత్సహించండి. సంగీత వాయిద్యాలు నేర్చుకోవడం కూడా పిల్లల సృజనాత్మకతను పెంపొందించడానికి సహాయపడుతుంది.

**ఫుడ్ డైట్...** పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి సమతుల్య పోషకాహారం చాలా అవసరం. వారికి అన్ని రకాల పోషకాలు అందేలా చూడాలి. పండ్లు, కూరగాయలు, ధాన్యాలు, ప్రోటీన్లు, పాల ఉత్పత్తులు పిల్లల ఆహారంలో తప్పనిసరిగా ఉండాలి. ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉన్న ఆహారం మెదడు అభివృద్ధికి చాలా మంచిది.

**మాట్లాడే నైపుణ్యం..** పిల్లలతో ఎక్కువగా మాట్లాడటం వల్ల వారి భాషా నైపుణ్యాలు మెరుగుపడతాయి. వారితో వివిధ విషయాల గురించి చర్చించండి. వారి అభిప్రాయాలను తెలుసుకోండి. ఇది వారి కమ్యూనికేషన్ నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేస్తుంది.

**మొబైల్ వాడకం..** పిల్లలు మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను ఎక్కువగా ఉపయోగించకుండా చూడాలి. స్క్రీన్ టైమ్ ను తగ్గించి, ఆరుబయట ఆడుకోవడానికి, పుస్తకాలు చదవడానికి, కుటుంబంతో గడపడానికి ప్రోత్సహించాలి.


సరైన నిద్ర... పిల్లలకు తగినంత నిద్ర చాలా అవసరం. నిద్ర లేకపోవడం వల్ల వారి ఆరోగ్యం, ఎదుగుదలపై ప్రభావం పడుతుంది. పిల్లలకు రాత్రిపూట తొందరగా నిద్రపోయే అలవాటును అలవాటు చేయాలి.

**ప్రేమ.. ప్రోత్సాహం...** పిల్లలకు తల్లిదండ్రుల ప్రేమ, ప్రోత్సాహం చాలా అవసరం. వారిని ఎప్పుడూ ప్రోత్సహించండి. వారి విజయాలను కొనియాడండి. వారి తప్పులను క్షమించి, వాటిని సరిదిద్దుకోవడానికి సహాయపడండి. పిల్లలతో సమయం గడపడం, వారితో కలిసి ఆడటం, వారితో మాట్లాడటం వంటివి వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి. పిల్లల పెంపకం అనేది ఒక నిరంతర ప్రక్రియ. తల్లిదండ్రులు తమ పిల్లల అవసరాలను అర్థం చేసుకుని వారికి సరైన మార్గదర్శకత్వం అందించాలి. పైన పేర్కొన్న సూచనలను పాటించడం ద్వారా మీరు మీ పిల్లలను తెలివిగా, ఆరోగ్యంగా, సంతోషంగా పెంచవచ్చు.

## ముదిరిన టీటీడీ బోర్డు Vs ఎంప్లాయిస్ వివాదం..

**క్షమాపణలు చెప్పాల్సిందేనంటూ డిమాండ్!**

**తిరుపతి :** టీటీడీలో ఇప్పుడు మరో కొత్త వివాదం తెర మీదకు వచ్చింది. టీటీడీ పాలకమండలికి ఉద్యోగ సంఘాలకు మధ్య గ్యాప్ ఏర్పడింది. కొన్ని రోజులుగా ఈ వ్యవహారం అంతర్గతంగా నడుస్తున్నా ఇప్పుడు ఒక్కసారిగా బ్లాస్ట్ అయింది. రెండు రోజుల క్రితం కర్ణాటకకు చెందిన నరేష్ కుమార్ అనే టీటీడీ పాలక మండలి సభ్యుడు ఆలయ మహా ద్వారం ముందు



ఉన్న గేటు తీయకపోవడం ఇగోకు కారణమైంది. గేటు వద్ద ఉన్న బాలాజీ అనే ఉద్యోగి గేటు తీసేందుకు అంగీకరించకపోవడంతో చిర్రెత్తిన బోర్డు సభ్యుడు అగ్రహంతో ఊగిపోయాడు. గేటు తాళం తీయని బాలాజీ అనే ఉద్యోగిని దూషించడం చర్చకు మారింది. పాలకమండలి సభ్యుడిగా సరైన గౌరవం తనకు దక్కలేదన్న అక్కసుతో నరేష్ కుమార్ దుర్భాషలాడడంపై టీటీడీ ఉద్యోగ సంఘాలు తప్పు పడుతున్నాయి. గతంలో వరాహస్వామి ఆలయం వద్ద కూడా ఇదే తరహాలో ఉద్యోగి తప్పు చేయకపోయినా సస్పెండ్ చేశారంటున్న ఉద్యోగ సంఘం నేతలు ఉద్యోగి పట్ల దురుసుగా వ్యవహరించిన పాలకమండలి సభ్యుడిపై చర్యలకు డిమాండ్ చేస్తున్నారు. భవిష్యత్ కార్యాచరణకు సిద్ధం అవుతున్న ఉద్యోగ సంఘం నేతలు శ్రీవారి ఆలయ మహాద్వారం వద్ద ఉద్యోగిపై దాడి ఘటనపై టీటీడీ పరిపాలన భవనంలో ఉద్యోగ సంఘాల నేతలు సమావేశమై కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. మహాద్వారం వెలుపలకు వచ్చే మార్గం క్లోజ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారని ఈ మేరకు బోర్డు కూడా పెట్టారన్నారు. అయితే టీటీడీ ఉద్యోగి బాలాజీపై దురుసుగా ప్రవర్తించిన పాలక మండలి సభ్యుడు నరేష్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు ఉదయం 9.30 నుంచి 10.30 వరకు టీటీడీ పరిపాలన భవనం ఎదుట నిరసనకు సిద్ధమయ్యారు. గత 3 నెలలుగా టీటీడీ ఉద్యోగులపై వేధింపులు ఎక్కువయ్యాయని, ఈ మధ్యనే పాలక మండలి సభ్యురాలు పనబాక లక్ష్మి కూడా సూరి అనే ఉద్యోగిని బదిలీ చేయించారన్నారు. పడి కావలి వద్ద ఉద్యోగిని ఇబ్బంది పెట్టారన్నారు. ఇలాంటి సభ్యుల సభ్యత్వం రద్దు చేయాలని డిమాండ్ చేసిన ఉద్యోగ సంఘం నేతలు.. ఉద్యోగులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని అంటున్నా రు. ఇటీవల ఉద్యోగులపై అకారణంగా బదిలీవేటు వేసారని వారిని తిరిగి పునరుద్ధ రించాలని టీటీడీ ఉద్యోగ సంఘం నేత వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంత్రి నారా లోకేష్ ను కలుస్తామన్న టీటీడీ ఉద్యోగ సంఘం ప్రతినిధులు.. చర్యలు తీసుకోకుం టే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. బాలాజీ తోపాటు టీటీడీ ఉద్యోగులందరికీ క్షమాపణ చెప్పాలన్నారు. బోర్డు సభ్యుడికి మహా ద్వారం ప్రవేశం లేదన్నారు. టీటీడీ పాలక మండలి సభ్యుడు నరేష్ కు కేటాయించిన కారు, గెస్ట్ హౌస్, వెనక్కి తీసుకోవాలని టీటీడీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చీర్ల కిరణ్ డిమాండ్ చేశారు.

# అధిక గదులు ఏర్పాటు చేయండి


**పామిడి ఫిబ్రవరి 21 సూర్య న్యూస్ :** మండలం లో రామగిరి స్కూల్ ను రామగిరి ఎంపీటీసీ మజ్జిగ రాజశేఖర్ సందర్శించడం జరిగింది. ఒకటవ తరగతి నుంచి



ఎనిమిదో తరగతి వరకు తరగతులు నిర్వహించడంతో పాటు అక్కడ ఉన్నటువంటి ఆరు ఏడు ఎనిమిదో విద్యార్థులు ఉండడానికి సరిగ్గా సదుపాయం లేక వంట రూము పక్కనే ఉన్నటువంటి రూములో చదువుకోవడం జరుగుతుంది .అక్కడ వెళ్లి పిల్లలను అడగగా మాకు ఇక్కడ సరిగ్గా రూములో సదుపాయం లేవు వంట చేసే పొగ అలాగే ఆ వేడి కూడా రూమ్ లోకి వస్తుంది ..అలాగే చాలా వేడిగా కూడా ఉంటుంది .వర్షాకాలం వస్తే వర్షం కూడా పడడంతో నీళ్లు కూడా కారుతాయి అని కూడా నాకు తెలియజేయడం జరిగింది. అలాగే పోయిన గవర్నమెంట్ లో ఆ యొక్క స్కూల్లో నిర్మించడానికి 60 లక్షలు నాడు నేడు కింద కూడా శాంక్షన్ చేయడం కూడా జరిగింది ..కానీ వాటిని కూడా ఎం ఈ ఓ నిర్లక్ష్యం తో వాటిని కన్స్ట్రక్షన్ చేయలేక ఉన్నటువంటి ఫండ్స్ కూడా గవర్నమెంట్ వచ్చిన తర్వాత రిటర్న్ వెళ్లిపోవడం జరిగింది.. వీటిని దృష్టిలో పెట్టుకొని ఎంఈఓ అలాగే ఎమ్మెల్యే ఎంపీ వెంటనే మరియు వెళ్లి పోయినటువంటి డబ్బులను శాంక్షన్ చేయించి రూమ్లు నిర్మించాలని ఎంపీటీసీ మజ్జిగ రాజశేఖర్ తెలియజేశారు.

## సోలార్ సిస్టమ్స్ ప్రారంభించిన
# ప్రభుత్వ విప్ కాలవ

**రాయదుర్గం ఫిబ్రవరి 21 సూర్య న్యూస్ :** పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సుమ సోలార్ సిస్టమ్స్ షో రూమ్ ను శుక్రవారం ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ



శ్రీనివాసులు ప్రారంభించారు. మారుతున్న పరిస్థితుల్లో గృహ, వ్యవసాయ, వాహన, వాణిజ్య ఇతరత్ర రంగాల్లో సోలార్ విద్యుత్ కీలకమవుతోంది. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా స్థానికంగానే సోలార్ పరికరాలను స్థానిక డీలర్లు టి.వెంకటేసులు, శ్రీనివాసులు, ధనుంజేయ ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చారు. ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు టిడిపి నాయకులు హనుమంత రెడ్డి, పి.పురుషోత్తం, జి.వెంకటేశులు, జి.లోకేష్, సీమెంట్ సీన, తదితరులు పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు...
# పరిష్కరించాలని వినతి



**రాయదుర్గం ఫిబ్రవరి 21 సూర్య న్యూస్ :** అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను పరిష్కరించాలని రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులును అగ్రిగోల్డ్ బాధితుల సంఘం నాయకులు కోరారు. ఎమ్మెల్యే నివాసంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. అగ్రి గోల్డ్ ఏజెంట్లు పడుతున్న బాధలు విన్నవించారు. కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్య దర్శి నాగార్జున, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కోట్రేష్, అగ్రిగోల్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రిస్వామి పాల్గొన్నారు.

# విద్యార్థుల దాహం తీరునా..!

**సి.బెళగల్ ఫిబ్రవరి 21 సూర్య న్యూస్** మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాదాపుగా 1400 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. విద్యార్థులకు



మధ్యాహ్న భోజన పథకం అనగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం ద్వారా దాదాపుగా 1400 మంది విద్యార్థులు భోజనం చేస్తున్నారు. ఈ పాఠశాలలో నీటి కొరత వలన భోజన సమయంలో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.ఇదే విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులును విచారించగా ఎండాకాలంలో విద్యార్థులకు చాలా ఇబ్బందిగా ఉంటుంది. అందుకే పై అధికారులు మా పాఠశాలకు ఒక బోరు వేయించాలని, ఆ బోర్డ్ ద్వారా విద్యార్థులకు నీటిని సరఫరా చేయవచ్చని తెలిపారు.ఇదే విషయాన్ని పాఠశాల చైర్మన్ గోవిందును అడగగా గతంలో బోరు వేశారని గత భోజన నిర్వహకులు వేసిన బోరును తిరిగి తీసుకువెళ్లారని పాఠశాల కమిటీ చైర్మన్ గోవిందు తెలియజేశారు. కాబట్టి సి.బెళగల్ ఉన్నత పాఠశాలలో ఒక బోరు వేసి విద్యార్థుల దాహాన్ని తీర్చాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల కమిటీ చైర్మన్ తెలియజేశారు.

# విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ

**యాడికి ఫిబ్రవరి 21సూర్య న్యూస్** మండలపరిధిలోనినిట్టూరుచిక్కేపల్లిజిల్లాపరిషత్ఉన్నత పాఠశాలలోమరియు యాడికి పట్టణం లోని సీ. యస్. ఐ. ఏయిడేడ్ పాఠశాల లలో..



తాడిపత్రి డివిజన్ జిపియంవోవో మధుసూ దనరాజు జాతీయ అంధత్వనివారణ కార్య క్రమంలో భాగంగా జిల్లాసివిల్ సర్జన్ డాక్టర్ సైదన్న ఆదేశాల మేరకు పాఠశాల విద్యార్థినీ విద్యార్థులలో 24 మంది విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు అందచేశారు కార్య క్రమం లోజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్ ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు ఏ.వీ.రమణా రెడ్డి ,ఉపాధ్యాయులు ఉదయ భాస్కర్ ,డి.వీ.యన్.శర్మ, పీ.లక్ష్మీనారాయణ,వై.భారతి ,మీరా ,మురళీకృష్ణ,భాస్కర్ రెడ్డి మరియు సీ యస్ ఐ స్కూల్ హెడ్ మాస్టర్ బీ .జయ ప్రసాద్ తదితర ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు సిబ్బంది.పాల్గొన్నారు.

# డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలి

## అమరావతిని ఫ్రీ జోన్ గా ప్రకటించాలి: ఏఐవైఎఫ్

**మంత్రాలయం ఫిబ్రవరి 21 సూర్య న్యూస్ :** డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలి. అమరావతిని ఫ్రీ జోన్ గా ప్రకటించి అక్కడ భర్తీ చేసే ఉద్యోగాల్లో 26 జిల్లాల వారికి అవకాశం కల్పించాలి ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి పి. రాజీవ్ డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 6 నుండి 9 వరకు శ్రీకాకుళంలో 22 వ రాష్ట్ర మహాసభలు విజయవంతంగా నిర్వహించుకోవడం జరిగిందని ఈ మహాసభల్లో రాష్ట్రవ్యాప్తంగా యువకులు ఎదుర్కొంటున్న సమస్యల పైన చర్చించి అనేక తీర్మానాలు చేయడం జరిగిందని ఆయన వివరించారు. 2014 లో రాష్ట్రం విడిపోయినప్పటి నుంచి మూడుసార్లు సాధారణ ఎన్నికలు జరిగినప్పటికీ 2018లో మినహాయిస్తే ఇప్పటివరకు డిఎస్సి నోటిఫికేషన్ ఇవ్వకపోవడం రాష్ట్ర పాలకులకు విద్య పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని ఆయన విమర్శించారు 2024 ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు తాను అధికారంలోకి వస్తే మొదటి సంతకం మెగా డీఎస్సీ పైనే పెడతానని హామీ ఇచ్చి అధికారం చేపట్టిన తర్వాత సంతకానికే పరిమితమయ్యాడు తప్ప డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు. వెంటనే డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలని కర్నూలు జిల్లా ఓర్వకల్లు లోని పారిశ్రామిక హబ్ లో ఏర్పాటు చేసే



పరిశ్రమల్లో స్థానిక యువత కే 75% ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని జీవో తీసుకురావాలని , రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల 60 వేల మంది వాలంటరీ లను కొనసాగించి వారికి గౌరవ వేతనం పదివేల రూపాయలు ఇవ్వాలని, విభజన హామీల్లో భాగంగా వెనకబడిన రాయలసీమ జిల్లాల్లో కడపలో ఉక్కు పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విశాఖ ఉక్కు పరిశ్రమకు సొంత గనులు కేటాయించాలని, కర్నూలు జిల్లాలో వలసల నివారణ కోసం శాశ్వత పరిష్కారం కావాలంటే పెండింగ్ సాగునీటి ప్రాజెక్ట్లైన వేదవతి, గుండ్రేవులను పూర్తిచేయాలని , రాష్ట్రవ్యాప్తంగా కల్తీ ఆహారం వల్ల ప్రజలు క్యాన్సర్ బారిన పడతా ఉన్నారని ఆహార కల్తీని నివారించి ప్రజల ఆరోగ్యాలను కాపాడే విధంగా కల్తీ నివారణ కోసం సమగ్ర చట్టం తీసుకురావాలని , రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరిగిపోతున్న డ్రగ్స్ కల్చర్ను అరికట్టి విద్యార్థుల్లో యువతలో డ్రగ్స్ వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి అవగాహన కల్పించి డ్రగ్ సప్లై చేసే వారిని కఠినంగా శిక్షించి డ్రగ్స్ రహిత రాష్ట్రముగా తీర్చిదిద్దాలని రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను ఆన్ లైన్ లో అందరికీ తెలిసే విధంగా చర్యలు చేపట్టాలని ప్రతి సంవత్సరం ఏపీపీఎస్సీ క్యాలెండర్ విడుదల చేసి యువతకు ఉపాధి అవకాశాల కల్పన కోసం భవిష్యత్తు లో సమరశీల పోరాటాలకు కొనసాగించాలని రాష్ట్ర మహాసభలో తీర్మానం చేయడం జరిగిందని పై డిమాండ్లను సాధన కోసం ఏఐవైఎఫ్ గా రాష్ట్రవ్యాప్తంగా యువతలో చైతన్యం కలిగించి పోరాటం కొనసాగిస్తామని ఆయన తెలియజేశారు.ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి రాజు ఉపాధ్యక్షులు విజయ్. నాయకులు మనోజ్ మురళీ ప్రణేష్ తదితరులు పాల్గొన్నారు.

# విధులు బహిష్కరించిన న్యాయవాదులు

**జగ్గయ్యపేట ఫిబ్రవరి21 సూర్య న్యూస్ :** భారత ప్రభుత్వం అమలు చేయదలచిన అడ్వకేట్స్ ఎమెండ్మెంట్స్ యాక్ట్ -2025 ను నిరసిస్తూ శుక్రవారం స్థానిక న్యాయవాదులు




కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ అత్యంత దుర్మార్గమైన ఈ చట్టం అమలును తీవ్రంగా అడ్డుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నెపాగ సుందరరావు, యర్రమాసు ధనుంజయుడు, బద్దుల వెంకటరామయ్య,మధు,ఆరెపల్లి వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, బిక్షమయ్య,శ్రీనివాస్ గౌడ్,ఆంజనేయులు, పూల నాగరాజు, దామల సంతోష్, రావూరి ప్రసాద్, మురళి, ప్రతాప్ రెడ్డి, నరేష్,అంకమ్మ రాజు, రవి,రాజశేఖర్,గురువుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# పింగలి శ్రీపాల్ రెడ్డి ని గెలిపించండి

## ఆరు హామీల అమలుకై కృషి చేస్తాం:మండల ఎమ్మెల్సీ కో ఆర్డినేటర్ రామారావు


**మహబూబాబాద్ ఫిబ్రవరి 21 సూర్య న్యూస్:** ఉమ్మడి వరంగల్-ఖమ్మం-నల్గొండ నియోజకవర్గ ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలు బలపరిచిన పీఆర్టీయు ఎమ్మెల్సీ అభ్యర్థి



పింగిలి శ్రీపాల్ రెడ్డి ని గెలిపిస్తే ఆరు హామీలు అమలుకై కృషి చేస్తామని మండల కోఆర్డినేటర్ రామారావు తెలిపారు. ప్రధానంగా సీపీఎస్ రద్దు చేయించుట, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57/457/5 ప్రకారం పాత పెన్షన్ అమలు పరుచుట,ఉపాధ్యాయులు, అధ్యాపకులు, కాంట్రాక్టు టీచర్లకు గరిష్ఠ పరిమితి లేకుండా కార్పొరేట్ హాస్పిటళ్లలో ఈఎచ్ఎస్ వర్తింప చేయిస్తాం.కాంట్రాక్టు ఉద్యోగులందరికీ పే స్కేల్, రెగ్యులరైజెషన్ కేజీబీవీతో పాటు ఆశ్రమ పాఠశాలలు, ట్రైబల్ పాఠశాలల్లో పని చేస్తున్న ఎస్ఎస్ఏ కాంట్రాక్టు ఉద్యోగులందరికీ పే స్కేల్, రెగ్యులరైజెషన్ కు కృషి చేస్తాం.క్వార్టర్లీ ప్రమోషన్స్, సర్వీస్ రూల్స్ అమలుపరిచి పదోన్నతులకు అర్హత, కొరకు 67 జీ.ఓ. పునరుద్ధరణ చేయించి ప్యానల్ సీనియారిటీ లిస్టుతో ఉపాధ్యాయులకు క్వార్టర్లీ ప్రమోషన్స్ ఇప్పిస్తామనీ, సర్వీస్ రూల్స్ అమలుపరిచి జెల్,ఎమ్ఈఓ, డైట్ లెక్చరర్స్ పదోన్నతులకు కల్పిస్తాము.మంచి ఫిట్మెంట్ తో పిఆర్సి సాధిస్తామని, మోడల్, గురుకుల, ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలు ఇప్పిస్తామని అలాగే అన్ని రకాల గురుకుల, ప్రభుత్వ పాఠశాలల సమయ సారిణి మార్పు చేయించుట కృషి చేస్తామని బయ్యారం మండల ఎమ్మెల్సీ ఎలక్షన్ కో ఆర్డినేటర్ గుగులోత్ రామారావు ఒక ప్రకటనలో తెలిపారు.

## 23న శ్రీ హజరత్ షా షా హుస్సేన్ పీర్ ఔలియా
# గంధ మహోత్సవం

**ఆత్మకూరు ఫిబ్రవరి 21 సూర్య న్యూస్ :** మర్రిపాడు మండలం నందవరం గ్రామ శివారులోని ఖాజా కండ్రిక(కురు కండ్రిక)లో వెలసి ఉన్న శ్రీ హజరత్ షాషా హుస్సేన్ పీర్ ఔలియా గంధమహోత్సవం



ఈనెల 23వ తేదీ ఆదివారం మధ్యాహ్నం జరుగనుందని దర్గా కమిటీ ఒక ప్రకటనలో తెలియజేశారు. హజ్రత్ శిష్యులు, భక్తులు,హిందూ ముస్లిం సోదరులు, ప్రజలు వేలాదిగా హాజరై గంధ మహోత్సవ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కమిటీ ఆహ్వానం తెలిపారు .కరెంటు సౌకర్యం లేని కారణంగా గంధ మహోత్సవ కార్యక్రమం మధ్యాహ్నం ఏర్పాటు చేశామని ఉదయం నుంచి భక్తులు, శ్రీవారి శిష్యులు, అభిమానులు దర్గాకు చేరుకోవలసినదిగా కోరుచున్నామని తెలిపారు. ఈ సందర్భంగా దర్గా దగ్గరికి వచ్చే వారందరికీ మధ్యాహ్నం భోజనం ఏర్పాటు ఉంటుందని కనుక ఒకరికి మరొకరు తెలుపుకొని ఎక్కువ మందిని సమీకరించుకొని దర్గాకు చేరుకుని శ్రీ హజరత్ కృపకు పాత్రులుకాగలరని ఈ సందర్భంగా దర్గా కమిటీ ఆహ్వానాన్ని తెలిపారు. అలాగే నూతన దర్గా కమిటీ ఎన్నిక గురువారం స్థానిక దర్గా ప్రాంగణంలో కోనంకి శ్రీనివాసులు నాయుడు అధ్యక్షతన కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కోనంకి శ్రీనివాసులు నాయుడు, ముఖ్య సలహాదారుగా షేక్ అబ్దుల్ జలీల్, అధ్యక్షుడు డా. షేక్ మహబూబ్ బాషా (డా.ఎస్ ఎం బాషా), వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మొహమ్మద్ గౌస్, ఉపాధ్యక్షుడు షేక్ గయాజుద్దీన్, ప్రధాన కార్యదర్శి షేక్ నవాబ్ జానీ, కార్యదర్శి షేక్ నజీర్, సంయుక్త కార్యదర్శి డా. నాయబ్ రసూల్, కోశాధికారి షేక్ నాయబ్ హుస్సేన్ లతోపాటు మరో 11 మందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో గంధమహోత్సవం ఘనంగా జరుగనుందని కనుక హిందూ ముస్లిం సోదరులు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని కమిటీ పిలుపునిచ్చింది.

## ఆటోలో ప్రయాణించే వారికి పూర్తి భద్రత,భరోసా కల్పించడమే
# పోలీసుల లక్ష్యం : సిఐ అశోక్ రెడ్డి

**అశ్వాపురం ఫిబ్రవరి 21 సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి సూచనల మేరకు మండలంలోని ఆటోల యజమానుల నుంచి సరైన డాక్యుమెంట్లు సేకరించి డిజిటలైజేషన్ చేసిన సమాచార యాప్ స్టిక్కర్ను ఆటో డ్రైవర్ల వెనకాల అంటించడం జరిగిందని సిఐ అశోక్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజలకు సురక్షితమైన ప్రయాణాన్ని కల్పించడమే, పూర్తి భద్రత కల్పించడం పోలీసుల లక్ష్యమని అన్నారు. ప్రయాణికులతో దురుసుగా ప్రవర్తించవద్దని డ్రైవర్లకు



సూచించినారు. ఆటో ఎక్కగానే ప్రయాణికులు డ్రైవర్ వెనక ఉన్న స్టిక్కర్ను ఫోటో తీసి పెట్టుకొని, ఏదైనా అనుకోని ఘటన జరిగితే వెంటనే ఆ ఫోటోను పోలీస్ స్టేషన్కు సమాచారం అందిస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని అన్నారు. రాత్రి సమయంలో ఆటో డ్రైవర్లు అధిక మొత్తంలో వసూలు చేసిన మార్గం మధ్యలో వదిలేసిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

## వికసిత భారత్, స్వర్ణాంధ్ర లక్ష్య సాధన లో వివిధ పథకాల పై కృషి చేయాలి

**నెల్లూరు ఫిబ్రవరి 21 సూర్య న్యూస్ :** భారత ప్రధాని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కలలు కంటున్న వికసిత భారత్, స్వర్ణాంధ్ర లక్ష్య సాధన లో భాగంగా వివిధ పథకాల అమలుకు వేగవంతమైన చర్యలు తీసుకోవాలని 20 సూత్రాల కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ సంబంధిత అధికారులకు సూచించారు.శుక్రవారం నగరంలోని జెడ్పి సమావేశం హాల్లో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను జిల్లా కలెక్టర్ ఒ ఆనంద్ తో కలసి సమీక్షించారు. భారతదేశాన్ని విశ్వగురు గా తీర్చిదిద్దే క్రమంలో అమలు చేయాల్సిన విధానాలు, వాటి ద్వారా భవిష్యత్ లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆనంద్ కేంద్ర ప్రభుత్వ%శీ% ద్వారా జిల్లాలో అమలవుతున్న వివిధ రకాల పథకాల గురించి వివరించారు. అనంతరం 20 సూత్రాల కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్, జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జిల్లా కలెక్టర్ ఆనంద్ లతో కలిసి మీడియాతో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ వినియోగం, జల్ జీవన్ మిషన్ అమలు తీరు , అమృత్ పథకం నిధుల వినియోగంతో సాధించిన ఫలితాలు, అమృత్ 2.0 లక్ష్యాలు , గ్రామీణసడక్ యోజన, లాక్ పతి దీదీ, గరీబ్ కళ్యాణ్ అన్నయోజన, పీఎంసూర్యఘర్, కుసుమ్, పీఎంఆవాసయోజన, పీఎం విశ్వకర్మ యోజన వంటి కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు తీరుతో పాటు, జిల్లాను



ఎలక్ట్రానిక్ హబ్ గా , వస్తు తయారీ కేంద్రంగా మలచడానికి ప్రణాళికలు రచించడం, జిల్లాలో పారిశ్రామికీకరణ అభివృద్ధి తదితర అంశాల పైన జిల్లా కలెక్టర్, ఇతర అధికారులతో సమీక్ష చేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి వివిధ పథకాలకు మంజూరవుతున్న నిధులు అర్హులైన అందరికీ అందాలన్నారు. గత ప్రభుత్వంలో జల జీవన మిషన్ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. అదేవిధంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద పూర్తయిన ఇళ్లలో కూడా లబ్ధిదారులు చేరలేదన్నారు. అలాగే అమృత్ పథకం వినియోగంలో కూడా నిధులు ఖర్చు పెట్టలేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులు కేంద్ర నిధుల కోసం తీవ్ర కృషి సల్పుతున్నారని, ఆయా పథకాలను మెరుగైన రీతిలో లబ్ధిదారులకు అందించుటకు అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లాలోని సోమశిల, కండలేరు ప్రాజెక్టులు జిల్లాకే కాకుండా సమీప కడప, అన్నమయ్య జిల్లాలకు నీటి వనరులను అందించే సౌలభ్యం ఉన్నవని తెలిపారు. అదేవిధంగా పి ఎం సూర్యఘర్ యోజన పథకం ద్వారా ప్రతి ఇంటిని విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మార్చాలనే ఉద్దేశంతో తయారు చేశారని, ఇందుకోసం విద్యుత్తు, సెర్ప్, మెప్మా, మున్సిపల్ శాఖల అధికారులు సంయుక్తంగా నిర్ణీత లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. అదేవిధంగా రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా మేలురకం పశువుల సంతాన ఉత్పత్తి పెంచడం, ఆవులు , గేదెలను సబ్సిడీ పైన రుణాలు అందించడం ద్వారా పాల ఉత్పత్తి పెంచి గ్రామీణులకు అదనపు ఆదాయం చేకూర్చడానికి కేంద్ర ప్రభుత్వం సహాయం చేస్తుందన్నారు.అలాగే జిల్లాలో కృష్ణపట్నం పోర్ట్, పూర్తి కావస్తున్న రామాయపట్నం పోర్ట్ చుట్టుపక్కల ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. జిల్లాలో ఉపాధి అవకాశాలు పెంచి జిల్లాను స్వర్ణాంధ్రలో భాగస్వామ్యం అయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకుని వికసిత భారత్ కు బాటలు వేయాలని కోరారు.

సూర్య



## ప్రతి ఒక్కరు మాతృభాష గొప్పధనాన్ని తెలియజేయాలి

**హిందూపురంఫిబ్రవరి 21సూర్య న్యూస్** స్థానిక పట్టణం లోని గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ లో ఘనంగా అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం



జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి గంగప్ప హాజరైనారు. ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, పద్మవతి హాజరైనారు. ఈసందర్భంగా మండల విద్యాధికారి గంగప్ప మాట్లాడుతూ 1952 లో అప్పటి పాకిస్తాన్ ఇప్పటి బంగ్లాదేశ్ వారు తమ మాతృభాషను బెంగాలీగా ప్రకటించాలని ఉద్యమం చేసి కొంతమంది ప్రాణాలు అర్పించారని, తర్వాత పాకిస్తాన్ 1956లో దిగివచ్చి ఉర్దూ మరియు బెంగాల్ భాషలను జాతీయ భాషగా.. వారు ప్రకటించారని తెలిపారు. యునెస్కో వారు 1999లో బాంగ్లాదేశ్ కోరిక మేరకు ఇతర దేశాలు ఒప్పుకొని ప్రపంచ మాతృభాష దినోత్సవాన్ని ఫిబ్రవరి 21న జరుపుకోవడం ఆనవాయితీ గా వస్తోంది అన్నారు . 2000 సంవత్సరం నుంచి ప్రపంచం మాతృభాష దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రతి వ్యక్తి మాతృదేవతను ఏ విధంగా కాపాడుతారో అదేవిధంగా మాతృభాష ను కూడా కాపాడుకోవాలని లేకపోతే తెలుగు భాష కూడా అంతరించిపోతోందని ప్రతి సంవత్సరము కొన్ని భాషలు అంతరించిపోతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా తెలుగు భాష ఔన్నత్యాన్ని గొప్పదనాన్ని తీయదనాన్ని గురించి పాటలు పాడి వివరించారు. ఈ కార్యక్రమం లొ ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

## మానసిక శారీరక ఆరోగ్యానికి మార్గదర్శకత్వం

ధ్యానంపై చైతన్య హైస్కూల్లో అవగాహన కార్యక్రమం

**వేంపల్లి ఫిబ్రవరి 21సూర్య న్యూస్:** వేంపల్లి శ్రీ చైతన్య హై స్కూల్లో శుక్రవారం నిర్వహించబడిన "ధ్యానం అవగాహనా కార్యక్రమం" నిర్వహించబడింది. ఈ




కార్యక్రమంలోబి. రమేష్ రెడ్డి మరియు ఎస్. జై లలిత తమ విలువైన మాటలతో, ధ్యానం యొక్క ప్రయోజనాలు, మానసిక శాంతి మరియు ఒత్తిడి నియంత్రణ అంశాలపై అవగాహనను పంచుకున్నారు ధ్యానం ద్వారా మనస్సు ఎలా ప్రశాంతమవుతుందో, ఏకాగ్రత పెరుగుదలతో పాటు శారీరక ఆరోగ్యం పట్ల కూడా దాని ప్రభావాన్ని వివరిస్తూ, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులకు మార్గదర్శకత్వం అందించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ బి.చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో కీలక పాత్ర పోషించి, ధ్యానం విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది జీవితాల్లో కొత్త ఆశ, ప్రేరణ మరియు స్ఫూర్తిని అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా స్కూల్ సమాజంలో ధ్యానం పట్ల అవగాహన పెరిగి, మానసిక, శారీరక మరియు సామాజిక ఆరోగ్యాన్ని మెరుగుపరచుకునే మార్గాన్ని నిరూపించడమే కాక, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉంది అన్నారు.

## ప్రభుత్వ జూనియర్లో... వీడ్కోలు సమావేశ కార్యక్రమం

**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 21 సూర్య న్యూస్:** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వీడుకోలు సమావేశం జరిగింది. ఆ సమావేశంలో డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ గంగన్న



మాట్లాడుతూ మీరు మంచి భవిష్యత్తు కోసం చదవండి సమాజానికి మరియు మీ తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఇంటర్ అయిన తర్వాత ఇక్కడ ఈ ఆవరణలో డిగ్రీ కళాశాలలో చేరండి అని చెప్పారు మరియు తల్లితండ్రులు లేని విద్యార్థులు ఎవరైనా ఉన్నా డిగ్రీ మూడు సంవత్సరాల పాటు ఫీజులు మరియు వారి కయ్యు ఖర్చు నేను ఇస్తానని చెప్పారు అదేవిధంగా సొంత నిధులతో 125 మంది సీనియర్ విద్యార్థులకు మార్చి ఒకటో తేదీ నుంచి పరీక్షలు ప్రారంభమవుతున్న సందర్భంగా వారికి ఒక ప్యాడ్ మరియు మూడు పెన్నులు ఇవ్వడం జరిగింది ఇంకా చాగలమరి కందుకూరు కస్తూరిబా ఆదర్శ కళాశాలలో కూడా అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ సీనియర్ అధ్యాపకులు మల్లేశ్వర్ రెడ్డి, డిగ్రీ అధ్యాపకులు విజయలక్ష్మి, డాక్టర్ రాజు, నాగ మస్తాన్, డాక్టర్ వెంకటసుబ్బయ్య, డాక్టర్ జయచంద్ర, వెంకటేష్, కుమార్ కాశి విశ్వనాథ్, స్వరూప మరియు కార్యాలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలికను వేధించిన యువకుడికి రిమాండ్



**తాళ్ళపూడి ఫిబ్రవరి 21 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని వేగేశ్వరపురం కాలేజీలో ఈవ్ టీజింగ్ పాల్పడుతున్న గొల్ల అనిల్ కుమార్ అనే యువకుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తాళ్లపూడి ఎస్ఐ రామకృష్ణ గురువారం తెలిపారు కాలేజీలో ఓ యువతిని ప్రేమిస్తున్నానంటూ వేధిస్తూ ఆమెను కొట్టడంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు దీనిపై కేసు నమోదు చేసి యువకుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. ఈవ్ టీజింగ్ పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు.

## పొగాకు ప్రయోగాలకు సహకరించండి

**తాళ్ళపూడి ఫిబ్రవరి 21 సూర్య న్యూస్ :** మండలంలోని అన్నదేవరపేట గ్రామంలోని దుగ్గిరాల సుబ్బారావు మరియు పోసిన నారాయణరావు లకు సంబంధించిన వర్జీనియా పొగాకు పంటలను సర్వే నంబర్లు 407/1 మరియు 226/2 లలో ఈరోజు పరిశీలించుట జరిగినది అని ఏ.ఏస్. ఓ జోడాల వెంకట్ అన్నారు ఆయన మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం లాగానే ఈ రబీ సీజన్ లో పోచవరం మరియు అన్నదేవరపేట గ్రామాలలో వర్జీనియా పొగాకు పంట కోత ప్రయోగాలు చేస్తున్నాము అని రైతులు ఆకులు వేరు చేసే సమయం లో వ్యవసాయ సహాయకుడికి తెలియజేయాలి అని మేము నిర్దేశించిన ప్రదేశం లోని ఆకులను ప్రత్యేకంగా ఉడికించి గ్రేడ్ చేయాలి అని పచ్చి ఆకులు మరియు ఎండిపోయిన ఆకుల తూకములు నమోదు చేసుకొని ప్రభుత్వానికి అందించాలి అని అన్నారు దిగుబడి



వ్యత్యాసములు లెక్కించి తదనుగుణంగా రైతులకు ఇన్స్యూరెన్స్ లేదా ఇతర ఆర్థిక మరియు ఆర్దికేతర సహాయములు అందించుటకు ప్రభుత్వానికి సరి అయిన లెక్కలు ఇవ్వాలి అని కోరారు రాష్ట్ర స్థూల ఉత్పత్తి కి అవసరమైన డేటా కచ్చితత్వం తో ఇవ్వాలి కాబట్టి రైతులు సహకరించి ప్రయోగాలు చేసి ప్రణాళిక మరియు వ్యవసాయ శాఖలకు సహకరించమని జోడాల అన్నారు వీరితో పాటు అన్నదేవరపేట వ్యవసాయ సహాయకులు సతీష్, రైతులు సుబ్బారావు, నారాయణ, సాయి పాల్గొన్నారు.

## బహుళ అష్టమి సందర్భంగా విశేష పూజలు

**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 21 సూర్య న్యూస్ :** బహుళ అష్టమి సందర్భంగా చిన్న కందుకూరు గ్రామంలో వెలిసిన కాలభైరవ స్వామికి మరియు కాళికామాత అమ్మవారికి ఉదయం



నుండి భక్తులు చేత అభిషేకాలు మరియు విశేష పూల అలంకరణ జరిగినది భక్తులందరూ పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకొని మధ్యా హ్నం ఒంటిగంటకు మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం దేవాలయ కమిటీ వారు నిర్వహించారు శ్రీ రామదండు భజన సంగం గ్యాస్ పుల్లయ్య వారిచే భజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు నూక గోపి రెడ్డి, ఉపాధ్యక్షులు వెలుగోటి పుల్లారెడ్డి సెక్రటరీ గంగుల రామిరెడ్డి, ట్రెజరర్ కాటంరెడ్డి, దస్తగిరి రెడ్డి, పూజారులు శేఖర్ అయ్యా, ఈశ్వరయ్య గ్రామ ప్రజలు మరియు భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్రహారం బ్రిడ్జి మరమ్మత్తులు పూర్తి

**జగ్గయ్యపేట ఫిబ్రవరి21 సూర్య న్యూస్ :** రెండు నెలల క్రితం కురిసిన అకాల వర్షాలకు పాలేరుకు వరదలు సంభవించి అగ్రహారం బ్రిడ్జి మరియు రోడ్డు పాడైపోయాయి. 15 రోజుల క్రితం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అక్కడ పరిస్థితులు గమనించి రానున్న మహా శివరాత్రి సందర్భంగా వేల మంది భక్తులు ఆ బ్రిడ్జి పై నుంచి ప్రయాణించే అవకాశం ఉందని, కేసిపి యాజమాన్యం వారితో మాట్లాడి సీఎస్ఆర్



నిధుల ద్వారా రోడ్డు మరమ్మత్తులు పూర్తి చేయించారు. శుక్రవారం ఎమ్మెల్యే బ్రిడ్జిని పరిశీలించారు. రెండు, మూడు రోజుల్లో బ్రిడ్జి కు ఇరువైపులా ఫెన్సింగ్ కూడా ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తాతయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కౌన్సిలర్లు గొట్టే నాగరాజు, నకిరకంటి వెంకట్, పేరం సైదేశ్వరరావు, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మల్లెల కొండయ్య, దువ్వల రామకృష్ణ, కాటగాని నరసింహారావు, గుండ్ల కృష్ణారావు, వడేఘర్ ప్రకాష్, అనుమాల వేదాద్రి, అయ్యప్ప, తదితరులు పాల్గొన్నారు.

### పులివెందుల రాళ్ల దాడిలో...

## ఇరు వర్గాలపై కేసు నమోదు

: అర్బన్ సిఐ నరసింహులు




**పులివెందుల ఫిబ్రవరి21సూర్య న్యూస్:** పులివెందుల గురువారం క్రిస్టియన్ లైన్ లో జరిగిన రాళ్ల దాడులు ఇరు వర్గాల కు గాయాలు అవ్వడంతో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంగతి తెలిసింది ఈ కేసును సీరియస్ గా తీసుకున్న పులివెందుల అర్బన్ సీఐ నరసింహులు ఇరు వర్గాల పై ఐపిసి సెక్షన్ 307 కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు, ఈ సందర్భంగా అర్బన్ సిఐ నరసింహులు మాట్లాడుతూ ఇప్పటికే పులివెందులలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా గట్టి చర్యలు తీసుకుంటున్నాం, కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, పులివెందుల డిఎస్పి మురళి నాయక్ ఆదేశాలతో రోజు గస్తిని ముమ్మరం చేసాం ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తూ శాంతి భద్రతలకు ఆటంకం కలగకుండా ఘర్షణలకు పాల్పడితే వారిపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం, ముఖ్యంగా రాత్రి 10 గంటల తర్వాత కొంతమంది అల్లరి మూకలు మద్యం మత్తులో విచ్చలవిడిగా రాష్ డ్రైవింగ్ చేస్తున్నట్లు సమాచారం వచ్చింది వీటిపై కూడా ప్రత్యేక దృష్టి పెడతాం ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని ఆయన తెలిపారు.

### శివ స్వాముల సామూహిక వివాహాలకు 10వేల రూపాయలు అందించిన

## ఎల్ఎల్సి డిసి చైర్మన్ మిక్కిలినేని వెంకట శివప్రసాద్

**హొళగుంద ఫిబ్రవరి 21 సూర్య న్యూస్:** ఈనెల 23వ తేదీన మండల కేంద్రం హొళగుందలో శివ స్వాముల ఆధ్వర్యంలో ఆదోని రోడ్డులోని సోమేశ్వర దేవాలయం వద్ద నిర్వహించనున్న సామూహిక వివాహాలకు ఆర్థిక సహాయాన్ని అందజేసి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు, తుంగభద్ర బోర్డు దిగువ కాలువ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ మిక్కిలినేని వెంకట శివప్రసాదరావు అండగా నిలిచారు. సామూహిక



వివాహాలు పేదలకు ఆర్థిక భారాన్ని తగ్గించి అండగా నిలుస్తాయని , శివ దీక్షలో ఉన్న తాము ఆ పరమశివుని అనుగ్రహంతో చేస్తున్నటువంటి సామూహిక వివాహాలకు చేయూతనందించాలని కోరుతూ తనను కలిసిన శివ స్వాములు వివేకానంద, సిద్ధ లింగస్వామి, బర్మయ్య, జ్యోతి స్వామి తదితరులకు 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఎల్ ఎల్ సి డి సి చైర్మన్ మిక్కిలినేని వెంకట శివప్రసాద్ అందజేశారు. సామూహిక వివాహాలు సమాజంలో ఒక మంచి కార్యక్రమమని పేద కుటుంబాలకు అండగా నిలవడంతోపాటు పెళ్లిళ్లతో వారి కుటుంబాలు ఆర్థికంగా భారాన్ని మోయకుండా పవిత్రమైన శివ దీక్షలో ఉన్న శివ స్వాములు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరమైన విషయమని శివ స్వాములను అభినందిస్తూ డిసీ చైర్మన్ మిక్కిలినేని వెంకట శివప్రసాదరావు వారికి తెలిపారు. తాము కోరిన వెంటనే ఒక మంచి కార్యానికి అండగా నిలిచేలా పెద్దమనసుతో పదివేల రూపాయలు వితరణ గా అందించినందుకు శివ స్వాములు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు మిక్కిలినేని వెంకట శివప్రసాదరావుకు కృతజ్ఞతలు తెలిపుతూ ఈశ్వరుని ఆశీర్వాదాలు మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హొళగుంద మాజీ సర్పంచ్ రాజా పంపన గౌడ్, తెలుగుదేశం పార్టీ నాయకులు బాబి, అలేఖ్య విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలి

మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ నాయక్

**ధర్మవరం ఫిబ్రవరి 21 సూర్య న్యూస్ :** ధర్మవరం గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టిక ఆహారముతో పాటు, చక్కటి ఆరోగ్యాన్ని కూడా తప్పక పొందాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ నాయక్,




మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు చిన్న తంబి చిన్నప్ప తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎల్సికే పురములో గల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విరాళాన్ని అందించిన వారు చిన్న తంబి చిన్నప్ప కు కమిటీ బృందం, ఆసుపత్రి సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల పట్ల కుటుంబంలోని ప్రతి ఒక్కరూ కూడా తప్పనిసరిగా తోడుగా ఉంటూ, తగిన జాగ్రత్తలను తీసుకుంటూ, నెలవారి వైద్య చికిత్సలతో పాటు టీకాలు కూడా వేయించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం పొందేలా చూడాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలు ఎటువంటి టెన్షన్లకు గురికారాదని తెలిపారు. టీకాలు, వైద్య చికిత్సల విషయంలో నిర్లక్ష్యం ఉండరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వేణుగోపాల్, కార్యదర్శి మంజునాథ్, కోశాధికారి చంద్రశేఖర్, సంస్థ సభ్యులతో పాటు ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగులపై ప్రభుత్వం కక్ష సాధింపు తగదు

### వైసీపీ నియోజకవర్గ ఇంచార్జి తన్నీరు

**జగ్గయ్యపేట ఫిబ్రవరి21 సూర్య న్యూస్ :** దివ్యాంగులపై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు సరికాదని వైసీపీ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇంచార్జి తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. జగ్గయ్యపేట పట్టణంలో ప్రభుత్వ హాస్పిటల్ లో జరుగుతున్న రీ వెరిఫికేషన్ క్యాంపు వద్దకు శుక్రవారం వైసీపీ నాయకులతో కలసి వెళ్లి తన్నీరు పరిశీలించారు. వృద్ధులు పడుతున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా పరిశీలించి వారికి తాగునీరు, పండ్లు, బిస్కెట్లు అందజేశారు. ఈ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా2 లక్షల పెన్షన్లను తీసివేయాలనే రీ వెరిఫికేషన్ క్యాంప్ ఏర్పాటుచేసి వాళ్లని ఉదయం నుంచి సాయంత్రం దాకా నీళ్లు, కూడు లేకుండా హాస్పిటల్ చుట్టూ తిప్పుతున్నారని ఆవేదన



వ్యక్తం చేశారు. హాస్పిటల్ కి వచ్చిన దివ్యాంగులకు, వృద్ధులకు సరైన మౌలిక సదుపాయాలు అందజేయాలని డిమాండ్ చేశారు. రీ వెరిఫికేషన్ క్యాంపుకి వచ్చిన వారికి వీల్ చైర్లు ఏర్పాటు చేసి,ఇద్దరు ముగ్గురు డాక్టర్ల తోటి ఉదయం 9 గంటల నుంచి 12 గంటల లోపల వెరిఫికేషన్ పూర్తయ్యేలాగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ దివ్యాంగుల విభాగ అధ్యక్షులు పూర్ణకంటి బాబురావు, పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, వైస్ చైర్మన్ హాఫిజ్ జున్నీసా- ఫిరోజ్ ఖాన్, బీసీ విభాగ అధ్యక్షులు జివాజి నరసింహారావు, పట్టణ కార్మిక విభాగా అధ్యక్షులు గంగోలు వినోద్ కుమార్, పట్టణ ప్రచార కమిటీ విభాగ అధ్యక్షులు గోగుల వెంకయ్య, పట్టణ యువజన విభాగ కార్యదర్శి గోట్టిపాల సురేష్,కనకదుర్గ దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డ్ నెంబర్ నంబూరి రవి, బలుసుపాడు గ్రామ సర్పంచ్ సూర్యప్రకాష్ రావు, వ్యవసాయ మార్కెట్ యాడ్ మాజీ డైరెక్టర్ పింగళి నరసింహారెడ్డి, మన్నె అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## అధునాతన పరికరాలతో క్షయ వ్యాధిను

# నివారించవచ్చు

**: జిల్లా క్షయ వ్యాధి మెడికల్ ఆఫీసర్ కె. గాయత్రీ బాయి**

**ధర్మవరం ఫిబ్రవరి 21 సూర్య న్యూస్ :** అధునాతన పరికరాలతో క్షయ వ్యాధిని నివారించవచ్చునని జిల్లా క్షయ వ్యాధి మెడికల్ ఆఫీసర్ కె గాయత్రీ బాయి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థినీయులకు క్షయ వ్యాధి పై అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ క్షయ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకోవాలని తెలిపారు. తదుపరి క్షయ వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు, మందులు వాడే విధానాన్ని తెలియజేశామని తెలిపారు. అంతేకాకుండా ఈ వ్యాధితో బాధపడుతున్న వారికి చికిత్స సమయంలో ప్రతినెల ప్రభుత్వం పౌష్టిక ఆహారం కొరకు 6 నెలల పాటు వేయి రూపాయలు మంజూరు చేసిందని తెలిపారు. ఈ క్షయ వ్యాధికి మొదటి దశలోనే మందులు తీసుకున్న యెడల తొందరగా కోలుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ వ్యాధి నివారణ విభాగం డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మల్లికార్జున, నాగేంద్ర, ధర్మవరం అర్బన్ కమ్యూనిటీ ఆర్గనైజర్ లక్ష్మీనారాయణ, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, టీవీ సూపర్వైజర్లు, అధ్యాపకులు మల్లికార్జున, కళాశాల విద్యార్థినీలు పాల్గొన్నారు.



## సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రెండు పార్టీల విలీన సభ

# గోడపత్రికను విడుదల చేసిన నాయకులు

**ఆలూరు (రూరల్) ఫిబ్రవరి 21 సూర్య న్యూస్:** ఈనెల 23వ తేదీన విజయవాడలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రెండు పార్టీల విలీన సభ గోడపత్రికను సిపిఐ (ఎంఎల్) సవరప్ప, పిడిఎస్యు తాలూకా కార్యదర్శి మునిస్వామి తదితర నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయవాడలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రెండు పార్టీల విలీన సభ ఈనెల 23వ తేదీన జరగనుందని ఈ సభకు ప్రతి ఒక్కరూ తరలివచ్చి సభను విజయవంతం చేయాలని అన్నారు. అలాగే దేశంలో పేదరికం అణిచివేత మతోన్మాద శక్తుల పరిపాలన అరాచకాన్ని అణిచివేయాలంటే విప్లవ సంస్థలు ఏకధాటికి రావడం చాలా శుభసూచకమని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రశ్నించే గొంతుకలను అణిచివేసి చిత్రహింసలకు గురిచేస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్నారని వారి ఆగడాలకు అంతులేకుండా పోయిందని రాజకీయ వ్యవస్థ పని చేయకుండా వారి స్వలాభం కోసం కార్యకర్తలు వారికి బానిసలుగా ఉన్న జనబలగం లాబదాయం కోసమే దేశంలో బిజెపి పని చేస్తుందన్నారు ఇలాంటి అరాచక బూర్జువా రాజకీయ శక్తులను నడిచివేయాలంటే ప్రజా తిరుగుబాటు ప్రజా ఐక్యత చాలా అవసరమని ఇప్పటికైనా ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు గురుస్వామి ఈరన్న మాధవ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా అంతర్జాతీయ...

# మాతృభాష దినోత్సవం

**తెలుగు భాషను రక్షించుకోవడం బాధ్యత :డాక్టర్ ఎన్.తులసిరెడ్డి**


**వేంపల్లె ఫిబ్రవరి 21 సూర్య న్యూస్:** మాతృభాష తెలుగును రక్షించుకోవడం మనందరి భాధ్యతని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలుగు పండితులు ధర్నారెడ్డి, కృష్ణవేణి, పద్మజ, వెంకటరమణ, బ్రహ్మానందయ్య లను శాలువతో ఘనంగా సత్కరించారు. తులసిరెడ్డి మాట్లాడుతూ మనుషుల మధ్య అనుబంధాలు పెంచడంలో మాతృభాష ప్రముఖ పాత్ర వహిస్తుందన్నారు. మాతృభాష తల్లిపాలైతే, ఇతర భాషలు పోతపాలతో సమానమన్నారు. అలాగే పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేస్తూ జీఓ జారీ చేయడం చారిత్రక తప్పిదమని, తెలుగుభాష మన వారసత్వ ఆస్తి, దీన్ని కాపాడుకోవడం మనందరి భాధ్యత అన్నారు. తెలుగు మాధ్యమంలో చదివిన వారికి విద్యా, ఉద్యోగాల్లో 3 శాతం అదనపు మార్కులు కలపాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. ఎస్టీయూఏపీ రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సంగమేశ్వరరెడ్డి, తులసిరెడ్డి సతిమణి అలివేలమ్మ, మస్తాన్ వలి, నాయకులు సుబ్రమణ్యం, చెన్నకేశవ, అమర్, ఉత్తన్న, బద్రీ, వెంకటేష్, బాషా, రమణ, నాగరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.



## గుంతకల్లు రైల్వే డిఆర్ఎంని కలిసిన...

# ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం,ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

**గుంతకల్లు ఫిబ్రవరి 21 సూర్య న్యూస్ :** గుంతకల్లు రైల్వే డిఆర్ఎం ని డిఆర్ఎం ఆఫీస్ నందు గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం మరియు అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మరియు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి డిఆర్ఎం ని కలిసి గుంతకల్లు పట్టణం లో ఉన్న పలు రైల్వే బ్రిడ్జి ల సమస్యల గురించి చర్చించారు. ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ పట్టణం లో ప్రదానంగా ధర్మవరం గేట్ ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉందని గత పాలకులు కేవలం రాజకీయ లబ్ది కోసం ప్రజలను మభ్య పెట్టి ఓట్లు సంపాదించుకునేందుకు టెంకాయలు కొట్టి ధర్మవరం గేట్ ను అభివృద్ధి పనులు మొదలు పెట్టామని చెప్పుకున్నారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన 8 నెలలలోనే పట్టణం లో ఎన్నో అభివృద్ధి పనులు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారం తో మొదలు పెట్టామని తెలిపారు. అలాగే కసాపురం రోడ్డులోని రైల్వే బ్రిడ్జి హైట్ 5 ఇంచులు పెంచి తొందర్లోనే ప్రారంభించే కార్యక్రమం చేపట్టామని, హనుమాన్ సర్కిల్ లో కూడా ఫ్లైఓవర్ కి ప్రతిపాదనలు పంపామని కచ్చితంగా వీటన్నిటిని అభివృద్ధి చేసే బాధ్యత నేను ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తీసుకుంటామని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మరియు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బిఎస్ కృష్ణారెడ్డి, ముస్టూరు భాస్కర్, మున్సిపల్ కమిషనర్ నయీముద్దీన్, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు



## వివిధ రహదారులకు రోడ్లు వేయాలని....

# ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్ధసారధి కి వినతి

**హొళగుంద ఫిబ్రవరి 21 సూర్య న్యూస్:** మండలంలోని వివిధ రహదారులకు రోడ్లను వేయాలని మండలంలోని బిజెపి నాయకులు నేషనల్ కౌన్సిల్ మెంబర్ చిదానంద, మాజీ బిజెపి మండల అధ్యక్షుడు ఏఈఎన్. ప్రసాద్, మండల వైస్ ప్రెసిడెంట్ పులిగన్న మహేష్ తదితరులు ఆదోని ఎమ్మెల్యే పార్థసారథికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధనాపురం నుండి హొలగుంద వరకు ప్రధాన రహదారి రోడ్డును వేయాలని అన్నారు. అలాగే ఆర్ అండ్ బి ఈ.ఈని కలిసి ధణాపురం-హొళగుంద రహదారి గూర్చి అడుగగా గతంలో ఇచ్చిన కాంట్రాక్టు వర్క్ లను రద్దు చేయడం జరిగిందని తిరిగి కొత్త టెండర్లు పిలవడం జరుగుతుందని త్వరలోనే రోడ్డు పనులు జరుగుతాయని ఆయన వివరించారు. అలాగే పంచాయతీ రాజ్ ఈఈని కలిసి మండలంలోని గజ్జహళ్లి నుండి వందవాగిలి రోడ్డు కోగిలతోట నుండి గూళ్యం వరకు గ్రామీణ రహదారులు మరమ్మతులు చేపట్టాలని వినతిపత్రాన్ని అందించడం జరిగిందన్నారు. అనంతరం తాము ఇచ్చిన వినతులను ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.







## విజ్ఞానవంతుడు కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి

# పేరాబత్తులకు పట్టం కడదాం

**ఎటపాక ఫిబ్రవరి 21 సూర్య న్యూస్:** ఎటపాక మండలం లక్ష్మీపురం పంచాయతీ లో పాలమడుగు గ్రామాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం కార్యక్రమం చేస్తూ కణితి మధు మాట్లాడుతూ ఈనెల 27 న జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజ్ఞతతో ఆలోచించి విజ్ఞానవంతుడైన పేరాబత్తుల రాజశేఖరానికి పట్టం కట్టాలని కణితి మధు పిలుపు నిచ్చారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల నుంచి కూటమి అభ్యర్థిగా పోటీలో నిలిచిన పేరాబత్తుల రాజశేఖరం మంచి ఆలోచనపరులని, నిరుద్యోగుల సమస్యల పట్ల గళం వినిపిస్తారని పేర్కొన్నారు. కూటమి అభ్యర్థి పేరాబత్తుల విజయమే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. పేరాబత్తుల రాజశేఖరానికి ఒక్క అవకాశం ఇస్తే పట్టభద్రుల ప్రయోజనాలను కాపాడుతారన్నారు. నిరుద్యోగుల సమస్యలనూ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఏడేళ్ల తర్వాత ప్రజా ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లింపులు, వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం విజయం కోసం ఏ విధంగా అయితే కృషి చేశారో త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా రెట్టింపు స్థాయిలో కృషి చేసి రాజశేఖరానికి విజయం చేకూర్చాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికలకు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు చాలా వ్యత్యాసం ఉంటుందని, ఎమ్మెల్సీ ఎన్నికల బ్యాలెట్ పేపర్లో పార్టీ సింబల్ ఉండదని.. క్రమ సంఖ్యలో నెంబర్లు ఉండి పేర్లు మాత్రమే ఉంటాయని... కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం పేరు ఎదురుగా ఉన్న గడిలో 1వ నెంబర్ పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆయనకు అఖండ విజయం చేకూర్చాలని పట్టభద్రులను కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలో. మీడియం రాజు, కంగాల ప్రసాదు, మీడియం సురేష్, తదితరులు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పుట్టినరోజు సందర్భంగ అగాపే ఆశ్రమంలో అన్నదానం

**యాడికి ఫిబ్రవరి 21 సూర్య న్యూస్** మండలంలోని కమలపాడు రోడ్డు లో గల రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో నంద్యాల జిల్లా తోళ్ళమడుగు ప్రాంతంలో నివాసం ఉంటున్న మెట్ల జయన్న, భార్య దానమ్మ వారి పెద్ద కుమారుడు ఎలీషా భార్య నాగవేణి వీరి కుమార్తె శాన్వి 11వ పుట్టినరోజు శుభ సందర్భంగా అగాపే ఆశ్రమంలో ఉంటున్న వారికి అన్నదాన ఏర్పాటు చేయాలని ఎంతో ఆశపడి, ఆశ్రమానికి వచ్చి భోజనాలు సిద్ధపరచి కుటుంబముతో కలిసి అందరికీ అన్నదానం చేశారు. శాన్వి బాబాయ్ లు పెద్ద ఓబయ్య, చిన్న ఓబయ్య బంధుమిత్రులు పాల్గొన్నారు. ఇందు నిమిత్తమై ఆశ్రమ పౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుమార్తెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.



## విద్యార్థుల ఆత్మహత్యలపై సి. బి. ఐ, చేత

# విచారణ జరిపించాలి

**పామిడి ఫిబ్రవరి 21 సూర్య న్యూస్** ఈ మధ్యకాలంలో కొన్ని ప్రైవేట్ కాలేజీలు విద్యార్థుల పట్ల ఇస్తా సారంగా వ్యవహరించిన ప్రజల ప్రాణాలు పోతున్న ఎవరు మాత్రం పట్టించుకోకుండా ఉంటున్నందున పామిడి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో హరితదివ్యాంగులసేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు, బి. మోహన్ నాయక్ విద్యార్థులతో కలిసి సమావేశం నిర్వహించారు బి. మోహన్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో వరుసగా విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా కూటమి ప్రభుత్వం స్పందించడంలేదని అనంతపురం జిల్లా వ్యాప్తంగా దాదాపు నలుగురు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని ప్రైవేట్ విద్యాసంస్థలలో వేదింపులు తట్టుకోలేక విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని కూటమి ప్రభుత్వం ప్రైవేట్ విద్యాసంస్థల పై కఠిన చర్యలు తీసుకుని సీజ్ చేయాలని విద్యార్థుల ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్రంలో విద్యార్థులను ఏకం చేసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కూటమి ప్రభుత్వానికి హెచ్చరించారు ఈకార్యక్రమంలో మణికంఠ,గోపినాథ్,భాస్కర్, రాము,రమేష్ రెడ్డి,అశోక్ బాబు,నాగేంద్ర,నాగరాజు, పాల్గొన్నారు.



## హ్యూమన్ రైట్స్ జనరల్ సెక్రెటరీకు

# బార్కస్ మసీద్ సభ్యులు సత్కారం

**నెల్లూరు ఫిబ్రవరి 21 సూర్య న్యూస్ :** ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ జనరల్ సెక్రటరీ గా ఎన్నికైన మదీనా వాచ్ అండ్ టైమ్లాండ్ అధినేత డాక్టర్ లయన్ హాజీ షేక్ ఇంతియాజ్ ని ఈ రోజు బార్కస్ మస్జిద్ లో అక్కడి కమిటీ మెంబర్స్ మరియు సభ్యులు శాలువాలు కప్పి చాలా ఘనంగా సత్కరించారు..ఇంతియాజ్ మాట్లాడుతూ తనకి ఈ పదవి రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు అలాగే మీకు ఏ సమస్య వచ్చినా తన దగ్గరకి తీసుకువస్తే దానిని పరీక్షించి వారి సమస్య పరిష్కరించేలా చేస్తానని అన్నారు ప్రజలకు ఎల్లవేళలా తన వంతు శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా సమాజంలో ఉన్న బడుగు బలహీన వర్గాల సమస్యలు ఏమున్నా లావా పేక్ష చూడకుండా న్యాయం చేస్తారని అన్నారు.. తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ మానవ హక్కులను కాపాడతానని తెలిపారు.



# అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

**తాళ్ళపూడి ఫిబ్రవరి 21 సూర్య న్యూస్ :** ఫిబ్రవరి-21 అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా తెలుగు భాషా ప్రియులు జోడాల వెంకట్ తన భాషాభిమానమును ఇలా కొనియాడారు మనిషిని, జంతువుల నుండి విడదీసింది భాషే అని మనిషి జీవితంలో మొదట నేర్చుకునే భాష మాతృభాష అని , తల్లి ఒడే బిడ్డకు తొలి బడి అని , తన తల్లిని ఎవరూ చెప్పకుండానే అమ్మా అని బిడ్డ ఎలా పిలుస్తాడో మాతృభాష కూడా అంతే సహజంగా అబ్బుతుంది అప్రయత్నంగానే అమ్మ బాషా వస్తుంది అమ్మ మాటే మాతృభాష అని అందుకే ప్రతి బిడ్డ అమ్మను కాపాడుకున్నట్టే మాతృభాషను కూడా కాపాడుకోవాలి అంటూమన మనుగడ కోసం ఇతర భాషలను నేర్చుకోవడంలో తప్పులేదు. అయితే వాటి ప్రభావం మాతృభాషపై పడకుండా చూసుకోవాలి. మాతృభాషను పరిరక్షించుకోవాలి. ఈ కర్తవ్యాన్ని గుర్తు చేసేందుకే అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఏటా నిర్వహిస్తున్నారు అని అన్నారు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ప్రతి ఏడాది ఫిబ్రవరి 21వ తేదీన నిర్వహించాలని యునెస్కో 30వ సాధారణ మహాసభ (1999 నవంబరు 17న) ప్రకటించింది. 2000 సంవత్సరం నుంచి ప్రతి ఏటా మాతృభాషా పరిరక్షణ కార్యక్రమాన్ని అప్పటి యునెస్కో డైరెక్టర్ జనరల్ ప్రకటిస్తూ వస్తున్నారు. ప్రపంచంలో చిన్న, పెద్ద భాషలన్నిటినీ రక్షించుకోవాలని, భాషా సాంస్కృతిక వైవిధ్యాన్ని కాపాడుకోవడం ద్వారానే మనం జీవ వైవిధ్యాన్ని కాపాడుకోగలమని యునెస్కో చెబుతోంది బహుభాషల విధానాన్ని ప్రోత్సహించాలని, అది విశాల దృష్టిని, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందిస్తుందని యునెస్కో ప్రకటించింది అని కొనియాడుతూ ఈ దినం ఏర్పాటు




గురించి ఇలా అంటూ బంగ్లాదేశ్ ఒకప్పుడు పాకిస్థాన్ లో భాగంగా వుండేది దానిని తూర్పు పాకిస్థాన్ అనేవారు ఆ ప్రాంతంలో ప్రజలు మాట్లాడే భాషపై ఆంక్షలు విధించారు. దీనితోసాధారణ ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, అధ్యాపకులు ఉద్యమం చేశారు 1952 నుండి నాలుగేళ్ల పాటు ఈ పోరు ఉద్ధృతంగా సాగింది ఈ ఉద్యమాన్ని అణచి వేసేందుకు పాక్ ప్రభుత్వం బల ప్రయోగం చేసింది ఫిబ్రవరి 21న పోలీసులుతో కాల్పులు జరిపించింది ఇందులో నెత్తురు ఏరులై పారింది. మాతృభాష పరిరక్షణ కోసం ఉద్యమించిన వారిలో నలుగురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు చివరికి దిగివచ్చిన పాక్ సర్కారు 1956లో బెంగాలీ, ఉర్దూ భాషలను అధికార భాషలుగా గుర్తించింది ప్రపంచ వ్యాప్తంగా సుమారు ఏడువేల భాషలు ఉన్నాయి అయితే కాలక్రమంలో కొన్ని భాషలు ఉనికిని కోల్పోతున్నాయి అని మాతృభాష అంతరించి పోయే ప్రమాదాన్ని పసిగట్టిన యునెస్కో ప్రజల జాతీయ, పౌర, రాజకీయ, సాంఘిక, ఆర్థిక సాంస్కృతిక హక్కుల్లో మాతృభాష అంతర్భాగమని స్పష్టం చేసింది. కనీసం 40 శాతం మంది పిల్లలు మాతృభాషను నేర్చుకోవడం మానేస్తే మాతృభాష ఉనికి కోల్పోయే ముప్పుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు అంటూ దేశ భాషలందు తెలుగు లెస్స' అనిఅన్నారు శ్రీకృష్ణదేవరాయలు. తెలుగుభాషలోని మాధుర్యం, గొప్పతనం ఇక ఏ భాషలోనూ లేదని చాలా మంది కవులు చెప్పారు ప్రపంచీకరణ నేపథ్యంలో నేటి ప్రపంచంలో దేశాల మధ్య, దేశ ప్రజల మధ్య సంబంధాలు ఎంతగానో పెరిగాయి అనేక రకాలైన పనుల కోసం ఒక దేశం నుండి మరొక దేశానికి వెళ్లడం సర్వ సాధారణమైపోయింది అందువల్ల ఇంగ్లిష్ అంతర్జాతీయ భాషగా ఆమోదం పొందింది అని అయితే ఈ ఇంగ్లిష్ భాష నేర్చుకోవడం ఒక అవసరం అయితే అదే సమయంలో మన మాతృభాషను నిర్లక్ష్యం చేయకూడదు ఎగతాళి చేయకూడదు కాబట్టి సుసంపన్నమైన మన భాషా సాహిత్య సౌందర్యాన్ని అవగాహన చేసుకోవడం, మన భాషను, సంస్కృతినీ కాపాడుకోవడం, భావి తరాలవారికి దీన్ని అందించడం ఆ భాషా సౌందర్యసంపదను కాపాడటం అందరి కర్తవ్యం అని మన తెనుగు వెలుగు దివ్వెగా శాశ్వత భాష గా నిలిచిపోవాలని జోడాల ఆకాక్షించారు .

### ఒక మాస్టర్ ప్లాన్ ప్రకారం...

# పెంచలకోన క్షేత్రం అభివృద్ధి

**మే నెలలో అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు**

**మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

**పెంచలకోన ఫిబ్రవరి 21 సూర్య న్యూస్** ఒక మాస్టర్ ప్లాన్ ప్రకారం పెంచలకోన శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయ అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర






దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చెప్పారు. శుక్రవారం ఉదయం పెంచలకోన క్షేత్రాన్ని వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ తో కలిసి మంత్రి సందర్శించారు. వేద పండితులు, ఆలయ అధికారులు మంత్రి, ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం లక్ష్మీనరసింహస్వామి, ఆదిలక్ష్మి అమ్మవారు, ఆంజనేయ స్వామిని మంత్రి, ఎమ్మెల్యే దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ పెంచలకోన క్షేత్రం అభివృద్ధికి ఒక మాస్టర్ ప్లాన్ రూపొందించామని, త్వరలోనే ఆమోదింప చేసి ఆలయ అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో చేపట్టిన అనేక అభివృద్ధి పనులు నిలిచిపోయి ఉన్నాయని, త్వరలోనే టీటీడీ వారితో సంప్రదించి ఈ పనులను కూడా మొదలు పెడతామని చెప్పారు. మే నెలలో జరగనున్న పెంచలకోన బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. భక్తులందరికీ కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా వసతి గదులు, దర్శన ఏర్పాట్లు చేస్తామన్నారు. ప్రభుత్వం, దాతలు, భక్తుల సహాయ సహకారాలతో పెంచలకోన క్షేత్రం అభివృద్ధికి పెద్దపేట వేస్తామని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అన్ని ఆలయాల్లో ఆధ్యాత్మిక శోభ కనిపిస్తుందన్నారు. అన్ని ఆలయాల్లో కూడా ఆగమ శాస్త్రాల మేరకు వేద పండితుల సూచనల మేరకు భగవంతుని కైంకర్యాలు, పూజా కార్యక్రమాలు, ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పురాతన ఆలయాలను ఒక్కొక్కటిగా ప్రక్షాళన చేస్తూ అభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు మంత్రి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు మెట్టుకూరు ధనుంజయ రెడ్డి, కేశవ్ చౌదరి, అశోక్, జిల్లా దేవాదాయ శాఖ అధికారి కోవూరు జనార్దన్ రెడ్డి, ఈవో శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### గోరంట్ల లో తాగునీటి సరఫరా పథకాలను

# పరిశీలించిన ఇఇ

**గోరంట్ల ఫిబ్రవరి 21 సూర్య న్యూస్ :** వేసవి సమీపిస్తున్న తరుణంలో తాగునీటి ఎద్దడిని నివారించేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా గ్రామీణ తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం




ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఇ.ఇ) మల్లికార్జునప్ప, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసులు శుక్రవారం గోరంట్ల పట్టణంలోని వివిధ నీటి పథకాలను సందర్శించి పరిశీలించారు. వేసవిలో కార్యదర్శులతో పాటు గ్రామ పంచాయతీల సిబ్బంది అప్రమతంగా ఉండి నీటి సరఫరాకు అంతరాయం రాకుండా జాగ్రతలు తీసుకోవాలని ఆదేశించారు. ఏదేని సమస్య ఉత్పన్నమైతే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు. కార్యదర్శులు వాటర్మెన్లను ఎప్పటికపుడు అప్రమత్తం చేయాలని వివరించారు. మండల ప్రభుత్వ కార్యాలయాల సముదాయం ప్రాంగణంలో ఉన్న వీటి నిలువ భూగర్భ ట్యాంకును పరిశీలించారు.దీని సామర్థ్యం, పంపింగ్ గురించి వాకబు చేశారు. ఈ టాంక్లోని పంపింగ్ ద్వారా ఎస్సీ బాలుర వసతి గృహం వద్ద ఉన్న ఓ. హెచ్.ఎస్.ఆర్ ట్యాంకుకు నీటిని నింపి పైప్లైన్ ద్వారా చిత్రావతి నదికి పడమర వైపు ఉన్న పట్టణానికి సరఫరా చేస్తున్నారు. అలాగే కొత్తచెరువు ట్యాంకు నుంచి వారానికి ఒకదఫా గోరంట్లకు నీరు సరఫరా జరిగినా పట్టణంలోని సగ భాగం వరకు వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా సరఫరా చేయవచ్చని ఇఇ మల్లికార్జునప్ప వెల్లడించారు. అనంతరం సమీపంలో ఉన్న తాగునీటి శుద్ధి ప్లాంట్ను పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలో వివిధ గ్రామాల్లో ఉన్న 41 ఎన్టీఆర్ శుద్ధి జలాల ప్లాంట్ గురించి ఇఇ అడిగి తెలుసుకున్నారు. మరుగున పడిన ఈ ప్లాంట్లను మరమ్మతులు చేయించి వాడుకలో తీసుకురావాలని డిఇఇ, ఎఇఇలకు ఆదేశించారు. దీనిపై హిందూపురం పార్లమెంటు సభ్యులు బికె పార్థసారథి పలుమార్లు ప్రస్తావించారని, వాడుకలో లేనివాటిని మరమ్మతులు చేయించాలని అదే విధంగా పట్టణంతో పాటు గ్రామాల్లోని రూ.5ల శుద్ధి జలాల ట్యాంకుల గురించిఅడిగి తెలుసుకున్నారు. పని చేయని వాటిని గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని, రూ.5ల శుద్ధి జలాలు వేసవిలో ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. అనంతరం పట్టణంలోని నీటి సరఫరా పథకాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అవసరమైతే వివిధ ప్రాంతాల్లో బోరులు వేసి పైప్ లైన్ల ద్వారా ఆయా ప్రాంతాల్లో ట్యాంకులను అనుసంధానం చేసి సరఫరా చేయాలని, వేసవిలో నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడరాదని పేర్కొన్నారు. వర్షాలు అంతంత మాత్రంగానే ఉన్నాయని, వేసవిలో అప్రమత్తంగా ఉండాలని విశదీకరించారు. అనంతరం ఎంపిడిఓ నరేంద్రకుమార్ వేసవిలో వీటి సరఫరా గురించి చర్చించారు.

### సుంకలమ్మ దేవాలయంలో

# ప్రత్యేక పూజలు

**పామిడి ఫిబ్రవరి 21 సూర్య న్యూస్** మండల పరిదిలొ కొండాపురం గ్రామంలొ ఉన్నటువంటి సుంకలమ్మ దవాలయంలొ శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు



అనంతరం బాక్తాదులు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం అమ్మ వారికి ప్రత్యేక అలంకరణ చేస్తారు కొండాపురం సుంకలమ్మ అంటే ఇరు రాష్ట్రాలలో కూడా ఒక ప్రత్యేకత ఉంది ఇక్కడ అమ్మవారిని మొక్కుకున్న వారికి ఆయువు ఆరోగ్యంతో పాటు కుటుంబం ఎల్లప్పుడూ సుఖ సంతోషాలను ఉండటమే గాక కోరిన కోరికలు నెరవేరుస్తూ ఉండటం గమనార్హం అందుకోసమే అమ్మవారి దర్శించుకునేందుకు వందలాదిమంది భక్తాదులు వస్తుంటారని ఆలయ ప్రధాన అర్చకురాలు తెలియజేశారు.

# ఘనంగా యువ నేత సాయి వికాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు







**రైల్వేకోడూరు ఫిబ్రవరి 21 సూర్య న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గంలో తనకంటూ యువతలో ఒక ప్రత్యేక గుర్తింపు పొంది తను నమ్ముకున్న తెదేపా పార్టీలో కీలక యువ నాయకుడిగా అటు ప్రజలకు ఇటు యువతకు సేవలందిస్తూ పార్టీ కార్యక్రమాలను తన శక్తి వంచన మేరకు విజయవంతం చేస్తున్న రైల్వే కోడూరు నియోజక వర్గం తెదేపా బాధ్యులు కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి నేడు అంగరంగ వైభవంగా జన్మదినోత్సవం వేడుకలు తమ అభిమానులు అంగరంగ వైభవంగా నిర్వహించారు వివరాల్లోకి వెళితే రైల్వే కోడూరు నియోజకవర్గంలో ముక్కా సాయి వికాస్ రెడ్డి కి ఒక ప్రత్యేక గుర్తింపును ఆయన సొంతం చేసుకున్నారు యువతకు ఆదర్శప్రాయంగా నిలుస్తూ తనదైన శైలిలో యువతను ఆకట్టుకుంటూ ప్రస్తుత రాజకీయాలకు సరైన యువ నాయకుడిగా రైల్వే కోడూరు నియోజకవర్గంలో అంచలంచెలుగా ఎదుగుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలతో మమేకమై సుపరిచితుడుగా మొదట ముక్కారు రూపానంద రెడ్డి ఫౌండేషన్ ద్వారా మంచి గుర్తింపు పొందారు ముక్కావారి పల్లి స్వగృహం నందు భారీ జన సందోహం మధ్య అభిమానులు తెచ్చిన కేకులను కట్ చేశారు ఈ సందర్భంగా మంగంపేట సీనియర్ నాయకులు తల్లెం రమణారెడ్డి గజమాల శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు అనంతరం రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు కొమ్మ శివ పుల్లంపేట మాజీ మండలాధ్యక్షులు ఆర్ఎస్ సుధాకర్ ప్రత్యేక కుల కుండీలో ఉంచిన రంగురంగుల ఆకులు కలిగిన మొక్కను జ్ఞాపికగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పెనగలూరు సీనియర్ నాయకులు దాసరి దామోదర్ మొలకల బాబు నాయుడు, కట్ట వెంకటేశ్వర్లు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రవి, రాజు తిమ్మిశెట్టిపల్లి మని హేమంత్ ముస్లిం మైనార్టీ నాయకురాలు మెహతాస్ బేగం జిక్రియ టిడిపిపార్లమెంట్ కార్యదర్శి దాసరి సుధావాణి, ముస్లిం మైనార్టీ రా నాయకులు అక్బర్ బాషా, సీనియర్ జర్నలిస్ట్ మరి రెడ్డయ్య, బియ్యాల రమణ, ఉపాధ్యాయ సంఘం నాయకులు ఆదినారాయణ రెడ్డి పాల్గొన్నారు.

### దాచూరు గ్రామంతో....

# 40ఏళ్ల అనుబంధం

**గ్రామాభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తా**


**సొంత గ్రామంలో కల్యాణ మండపం నిర్మించడం అమరా**

**శ్రీరాములు శ్రేష్ఠి గొప్ప మనసుకు నిదర్శనం**

**రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

**ఎమ్మెల్యే రామకృష్ణతో కల్యాణ మండపం ప్రారంభించిన మంత్రి**

**నెల్లూరు ఫిబ్రవరి 21 సూర్య న్యూస్ :** దాచూరు గ్రామంతో తనకు 40 ఏళ్ల అనుబంధం వుందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం కలువాయి మండలం దాచూరు గ్రామంలో పెంచలకోన ఆలయ మాజీ చైర్మన్ అమరా





శ్రీరాములు శ్రేష్టి తన సతీమణి అమరా వసుంధరమ్మ జ్ఞాపకార్థం నిర్మించిన శ్రీ పెనుశిల లక్ష్మి నరసింహస్వామి కల్యాణ మండపాన్ని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణతో కలిసి మంత్రి ప్రారంభించారు. తొలుత గ్రామానికి విచ్చేసిన మంత్రి, ఎమ్మెల్యేకి స్థానిక గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కల్యాణ మండపంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో మంత్రి పాల్గొన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ 1985నుంచి దాచూరు గ్రామంతో తనకు ప్రత్యేక అనుబంధం వుందన్నారు. గెలుపోటములతో సంబంధం లేకుండా తనకు గ్రామంలోని ప్రతి కుటుంబం అండగా నిలిచిందన్నారు. సొంత గ్రామానికి ఏదైనా మంచిపని చేయాలనే ఆశయంతో అమరా శ్రీరాములు శ్రేష్టి అత్యంత సుందరంగా ఈ కల్యాణ మండపాన్ని గ్రామస్థుల కోసం నిర్మించడం ఆయన ఉదారత, గొప్పమనసుకు నిదర్శనంగా మంత్రి కొనియాడారు. ఈ మండపాన్ని చుట్టుపక్కల గ్రామాలవారు కూడా వినియోగించుకోవాలని సూచించారు. జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. గ్రామంలో ముంపునకు గురైన పోలేరమ్మ, చెన్నకేశవస్వామి ఆలయాలను నిర్మిస్తామని, పోలేరమ్మ ఆలయానికి 30 లక్షలు, చెన్నకేశవస్వామి ఆలయానికి కోటి రూపాయలు మంజూరు చేశామని, ఏడాదిలోగా ఆలయాలను ప్రారంభిస్తామని మంత్రి చెప్పారు. గ్రామంలో హైస్కూల్కు జడ్పీ నిధులతో ప్రహారీగోడ నిర్మిస్తామని, విద్యార్థుల తాగునీటి కోసం మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఆదూరుపల్లి%-%గోనుపల్లి రహదారిని రెండులైన్ల రహదారిగా నిర్మిస్తామని చెప్పారు. గ్రామానికి అవసరమైన అన్ని సదుపాయలను కల్పిస్తామని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో కల్యాణ మండపం నిర్మాణదాత అమరా శ్రీరాములు శ్రేష్టి, అమరా శరత్బాబు, రాచపూటి పెంచలకుమార్, అమరా కుటుంబసభ్యులు, పాల్గొన్నారు.

# పోలీసుల అదుపులో పేకాటరాయుళ్లు

**తొండూరు ఫిబ్రవరి 21 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని మల్లేల గ్రామములో 13 మంది పేకాటరాయుళ్ళను తొండూరు ఎస్సై పెద్ద ఓబన్న వారి సిబ్బందితో కలిసి




అదుపులోకి తీసుకోవడం జరిగిందని రూరల్ సీఐ వెంకటరమణ తెలిపారు వారి వద్ద నుండి మూడు లక్షల 45 వేల 550 రూపాయలు నగదును స్వాధీనం చేసుకొని వారిని అరెస్టు చేయడం జరిగిందని అన్నారు. ఎవరు జూదానికి బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని ఆయన తెలిపారు. ఎక్కడైనా జూదం నిర్వహిస్తున్నట్లు మీ దృష్టికి వస్తే పోలీసులకు తక్షణమే సమాచారం అందించి సహకరించాలని ఆయన ప్రజలను కోరారు.

# బిజెపి నూతన మండల కమిటీ సమావేశం



**దేవరపల్లి ఫిబ్రవరి21 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని యర్నగూడెం గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు కోలా రామకృష్ణ అధ్యక్షతన జరిగిన మండల సమావేశమునకు ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర పాల్గొన్నారు సమావేశంలో నియోజకవర్గ కన్వీనర్ మైలు వాసు కోకన్వీనర్ మండ జనార్దన్ సీనియర్ నాయకులు కాట్రగడ్డ రవీంద్ర తిరుపతి శేషు అల్వార్ జిల్లాకార్యదర్శి బొడ్డు వీరరాఘవులు జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు బొట్టా శ్రీరామకృష్ణ జిల్లా ఓబీసీ సెక్రెటరీ అల్లంక సత్యనారాయణ జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పల్లి ధర్మేష్ కుమార్ మండల విస్తారక్ వివేకానంద మరియు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. వీరందరి సమక్షంలో %దీబీూ% నూతన మండల కమిటీ సభ్యులను మండల అధ్యక్షులు కోలా రామకృష్ణ ప్రకటించడం జరిగింది.

### శ్రీ కృష్ణ దేవరాయ జూనియర్ కళాశాలలో

# ఫేర్ వెల్ డే వేడుకలు

**గోరంట్ల ఫిబ్రవరి 21 సూర్య న్యూస్ :** పట్టణ కేంద్రంలో గల స్థానిక శ్రీ కృష్ణ దేవరాయ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఫేర్ వెల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ




సందర్భంగా కళాశాలలో ప్రిన్సిపల్స్ విజయలక్ష్మి భక్తవత్సలం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ భక్తవత్సలం గారు మాట్లాడుతూ మార్చిలో జరగబోయే పరీక్షల్లోవిద్యార్థులు తమ బాధ్యతను గుర్తుంచుకుని ఇష్టపూర్వకంగా చదివి మంచి ఉత్తీర్ణత సాధించి భవిష్యత్తులో మంచి ఉన్నత స్థానాలను అధిరోహించాలని కోరారు. అనంతరం సరస్వతి పూజ నిర్వహించి విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు మరియు కళాశాల అధ్యాపకులు ఆజాద్, జునీద్ భాషా, కవిత, బాల మోహన్, అరవింద్, హరీష్, నంద గోపాల్, శాంతి, శ్వేత, లక్ష్మీ, నౌరీన్, సుహాసిని, రిజ్వానా తదితరులు పాల్గొన్నారు.

# పులివెందులలో అభివృద్ధి ఎక్కడ జరిగింది, ఎవరికోసం జరిగింది

**రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి మహబూబ్ బాషా**

**పులివెందుల ఫిబ్రవరి21సూర్య న్యూస్:** పులివెందులలో అభివృద్ధి ఎక్కడ జరిగింది, ఎవరికోసం జరిగిందని రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్.మహబూబ్ బాషా నిలదీశారు. పులివెందుల పట్టణంలోని స్థానిక టీడీపి కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్.మహబూబ్ బాషా మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిన్నటి దినం వైసీపీకి చెందిన కొంతమంది నాయకులు పులివెందుల అభివృద్ధి గురించి మాట్లాడటం జరిగిందని ముఖ్యంగా పులివెందుల పట్టణంలో అభివృద్ధి ఎక్కడ జరిగిందో చెప్పాలంటే వైకాపా నాయకులు చెప్పినట్టు డబ్బులు సంపాదించుకోవడానికి రింగ్ రోడ్డు చుట్టూ కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలను పెట్టి రింగురోడ్డును అభివృద్ధి చేశారని అన్నారు. పులివెందుల ప్రజలకు ఇద్దరు ముఖ్యమంత్రులు వైయస్ రాజశేఖర్ రెడ్డి, వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉన్నప్పటికీ పులివెందుల తాగునీటి సమస్య తీర్చలేకపోవడం చూస్తే మీ అభివృద్ధి ఏమిటో అర్థమవుతుందని అన్నారు. పులివెందులలో నీటి సమస్య లేదని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ చెప్పడం హాస్యాస్పదంగా




ఉందని పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని నగిరిగుట్ట, భాకరాపురానికి ఒక్కసారి వెళితే నీటి సమస్య ఉందో లేదో చైర్మన్ కు తెలుస్తుందని అన్నారు. తాగునీటి సమస్య పట్టించుకోవడమంటే గరండాల వంక సుందరీకరణ పేరిట కోట్లాది రూపాయలను దుర్వినియోగం చేయడం కాదని ఎద్దేవా చేశారు. మున్సిపల్ రూముల పేరిట ఉన్న రూములను తొలగించి మరలా కట్టి డబ్బులను ప్రజల సొమ్మును వృధా చేశారని. మున్సిపల్ చైర్మన్ అన్నట్లు 23వ వార్డులో పోటీ చేయవలసిన అవసరం లేదని నువ్వు ప్రాతినిత్యం వహిస్తున్న నీ వార్డులో రాజీనామా చేసి పోటీకి రా నీపై పోటీకి నేనే నిలబడతా నేను గెలవకపోతే నేను మా ఇన్చార్జ్ బీటెక్ రవి ఇద్దరం రాజకీయ సన్యాసం తీసుకుంటామని సవాల్ విసిరారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మట్కా స్థావరాలను నిర్వహించింది ఎవరో ఒకసారి గుర్తు తెచ్చుకో మట్కా పంచాయతీలను చేసింది నువ్వు కదా అని అన్నారు. మట్కా డబ్బులతోనే అధికారంలో ఉన్నంతకాలం ఫ్లెక్సీలు కట్టించుకున్న వారు ఎవరో ఒక్కసారి గుర్తు తెచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖాసిం వల్లి, బాబా ఫక్రుద్దీన్, ఉలిమెళ్ళ, బాబు, మునయ్య, సమద్ తదితరులు పాల్గొన్నారు.

### పార్లమెంట్లో ప్రవేశపెట్టే బిల్లును

# వెనక్కి తీసుకోవాలి

**బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుందర్ రావు**

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 21 సూర్య న్యూస్ :** పార్లమెంట్లో ప్రవేశపెట్టే బిల్లును వెనక్కి తీసుకోవాలని, జగ్గయ్యపేట సివిల్ జడ్జి కోర్టు నందు శుక్రవారం బార్ అధ్యక్షులు అన్నె




పాగ సుందర్ రావు ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాద వృత్తిని నిర్వీర్యం చేయటానికి చూస్తున్నాయని అన్నారు. ఇప్పటికే న్యాయవాదులతో సంబంధం లేకుండా కేసులు కొట్టేయడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు సెంట్రల్ గవర్నమెంట్ వారు ఇండియా అడ్వకేట్ కోఆర్డినేటర్ పిలుపుమేరకు జగ్గయ్యపేట న్యాయస్థానం నందు నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. అడ్వకేట్ ఏమెట్ మెంట్ యాక్ట్ 2005లో తీసుకురావడం జరిగిందనిఈ ఆక్ట్ ద్వారా న్యాయస్థానాలు, న్యాయ కళాశాలలో ఉంటాయో లేదో కూడా తెలియని పరిస్థితి నెలకొందని అధికారులు పరిశీలించాల్సి ఉందని ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు బత్తుల వెంకటరామయ్య, దామాల సంతోష్, యాగ్రమాసు ధనుంజయుడు, శ్రీనివాస్ గౌడ్, ప్రతాపరెడ్డి, ప్రసాదు, ఆర్ కృష్ణయ్య, దాసరి నాగేశ్వరరావు, పూల నాగరాజు, జూనియర్ న్యాయవాదులు గురువుల రాజు, అంకమరాజు, మురళి, రవికుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### మార్చి 8న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంను

# సద్వినియోగం చేసుకోండి

**సీనియర్ సివిల్ జడ్జ్ చైర్మన్ గీతాంజలి**



**ధర్మవరం ఫిబ్రవరి 21 సూర్య న్యూస్ :** మార్చి 8వ తేదీన నిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జ్, చైర్మన్ గీతా వాణి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీమార్గమే రాజ మార్గమని, ఈ లోక్ అధాలతో ఇచ్చే తీర్పు తుది తీర్పు అవుతుందని తెలిపారు. కచ్చిదారులు. పోలీసులు ,బ్యాంకు రుణం కేసులు, అందరికీ కూడా రాజీకు తగ్గ కేసులను పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు. అదేవిధంగా న్యాయవాదులు తమ కక్షిదారులతో చర్చించి ఈ లోక్ అదాలత్ జయప్రదం చేయాలని తెలిపారు

### అంగన్ వాడీ చిన్నారులకు మెరుగైన

# వైద్యం అందేలా చూడాలి

**అధికారులకు ఎంపి కేశినేని శివనాథ్**

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 21 సూర్య న్యూస్ :** ఎ.కొండూరు మండలం చీమలపాడు పెద్దతండలోని అంగన్ వాడీ కేంద్రం లో కోడి గుడ్డు తిని 11 మంది చిన్నారులు



గురువారం సాయంత్రం అస్వస్థతకు గురైన సంఘటన పై ఎంపి కేశినేని శివనాథ్ స్పందించారు. ఢిల్లీ వున్న ఎంపి కేశినేని శివనాథ్ కు విషయం తెలిసిన వెంటనే ఎన్టీఆర్ జిల్లా డిఎంహెచ్ ఓ సుహాసిని, చిన్నారులు చికిత్స పొందుతున్న మైలవరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ జయప్రకాష్లతో పోన్ లో మాట్లాడారు. చిన్నారుల అస్వస్థతకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. అలాగే చిన్నారులుఅస్వస్థతకుగురికావటానికి,వాంతులు ,విరోచనాలు కావటానికి గల కారణాలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటి కప్పుడు సమాచారమందించాలని తన కార్యాలయ సిబ్బందికి ఎంపి కేశినేని శివనాథ్ ఆదేశించారు.

# తోటమల్ల నియామకం పట్ల హర్షం

**చర్ల ఫిబ్రవరి 21 సూర్య న్యూస్ :** జాతీయ మాల మహానాడు అధ్యక్షులుగా తోటమల్ల రమణ మూర్తి ని నియమించడంతో మాల మహానాడు జిల్లాలో బలమైన శక్తిగా



మారనున్నదని మాల మహానాడు మండల అధ్యక్షులు తోటమల్ల గోపాలరావు అన్నారు. జాతీయ మాల మహానాడు జిల్లా నూతన అధ్యక్షులుగా తోటమల్ల రమణ మూర్తి ని రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, జిల్లా ఇన్ ఛార్జ్ అశోద భాస్కర్ బుధవారం నియమించిన విషయం పాఠకులకు విధితమే. ఈ నేపథ్యంలో ఆయన నియామకాన్ని హర్షిస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని మాల మహానాడు కార్యాలయంలో మాల మహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మండల అధ్యక్షులు గోపాలరావు మాట్లాడుతూ రమణమూర్తి నియామకంతో జిల్లాలో మాల మహానాడు బలమైన శక్తిగా మారనున్నదని జోస్యం చెప్పారు. ఆయన నియామకానికి కృషి చేసిన వ్యవస్థాపక అధ్యక్షులు అద్దంకి దయాకర్, రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, జిల్లా ఇన్ ఛార్జ్ అశోద భాస్కర్, రాష్ట్ర పొలిటి బ్యూరో సభ్యులు చిట్టిమల్ల సమ్మయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎస్సీ వర్గీకరణ పై వివిధ రాజకీయ పార్టీలు అనుసరిస్తున్న విధానాలను తప్పుపట్టారు. దళితులు ఐక్యమత్యంగా ఉండి రిజర్వేషన్ శాతాన్ని పెంచుకునేలా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. దళితులకు 20 శాతం రిజర్వేషన్ పెంచాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ అంశం రాజ్యాంగ వ్యతిరేకమని అన్నారు. 2014 నుండి ఎస్సీ కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు తడికల లాలయ్య, భద్రాచలం నియోజకవర్గం నాయకులు తోటమల్ల విజయరావు, సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ బోళ్ల వినోద్, నాయకులు కుప్పా నిరంజన్, దొడ్డా వెంకటేశ్వర్లు, చింతల నాగేంద్ర, మంచాల చంటి తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి టెన్ని కోయిట్ పోటీలను....

# ప్రారంభించిన డీఈవో .వాసుదేవరావు

**గోపాలపురం ఫిబ్రవరి 21 సూర్య న్యూస్ :** మండలంలోని చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుచున్న “42వ రాష్ట్రస్థాయి టెన్ని కోయిట్” పోటీలను ప్రధానో పాధ్యాయులు శ్రీపాద లక్ష్మీ నరసింహ శాస్త్రి అధ్యక్షతన జిల్లా విద్యాశాఖ అధికారి కె. వాసుదేవరావు ప్రారంభించారు.. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ జిల్లా పరిషత్ హై స్కూల్ తక్కువ గ్రౌండ్ లో తక్కువ ఖర్చుతో క్రీడాకారులు అను వుగా అభివృద్ధి చేశారు, క్రీడాకారులు ఆర్థికంగా ఉద్యోగాలు పొందటానికి ఇది ఒక చక్కటి సువర్ణ అవకాశమని అన్నారు. నేటి యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడల పట్ల మక్కువ చూపించాలని, క్రీడలు ఆడితే వ్యాధులు దూరం అవుతాయని, ఆరోగ్యం అంతగా జీవించవచ్చునని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, క్రీడా మైదానాలే ఆధునిక క్రీడా ప్రాంగణాలని కొనియాడారు. కులాలకు మతాలకు అతీతమైన, క్రీడా మైదానమని, ప్రతిభకు ఏది అడ్డు కాకూడదని అన్నారు. క్రీడాకారులకు తగిన ఏర్పాట్లను చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. 13 జిల్లాల క్రీడాకారులకు శు భాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల



విద్యాశాఖ అధికారులు జి. శ్రీనివాసరావు, ఏ. మహేశ్వర రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి చంద్రశేఖర్, రవీంద్ర, సెక్రటరీ కె ఎన్ వి. సత్యనారాయణ, వ్యాయామ ఉపాధ్యాయులు నాగరాజు, ఎ. వెంకటేశ్వరరావు, రామకృష్ణారాజు, ఎం.



లక్ష్మణరావు, మునీశ్వరరావు, రమేష్, సిఆర్పి కొయ్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### అంగరంగ వైభవంగా అభయ ఆంజనేయ స్వామి

# ప్రథమ వార్షికోత్సవం

**గన్నవరం ఫిబ్రవరి 21సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని బుద్ధవరం గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామివారి ప్రథమ వార్షికోత్సవ మహోత్సవం ఆలయ కమిటీ



ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గుడిమెళ్ల దిలీప్ కుమార్ ఆచార్యుల సమక్షంలో ఉదయం స్వామివారి పంచామృత అభిషేకం, నవరసా భిషేకం, సింధూరాభిషేకం, పుష్పాభిషే కాలు వేడుకగా జరిగాయి. అనంతరం గణపతి హెూమం, లక్ష్మీ గణపతి హెూమం, నవగ్రహ హెూమం, ఆంజనేయ హెూమం, శాంతి హెూమం వంటి వైదిక కార్యక్రమాలు నిర్వహించగా, భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. సాయంత్రం లక్ష తమలపాకులతో సహస్రనామ గంధ సింధూర పూజ నిర్వహించి, హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. ఈ వేడుకల్లో ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంకట్రావును ఆలయ కమిటీ, అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ మహోత్సవం సందర్భంగా భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయగా, వేలాది మంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధికి చూసి సహకరించండి

# అసత్య ఆరోపణలు మానుకోండి

**పామిడి ఫిబ్రవరి 21 సూర్యా న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గుంతకల్లు శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు నియోజకవర్గంలో



గతంలో ఏ ఎమ్మెల్యే చేయలేని పని ప్రియతమ నాయకుడు ఎమ్మెల్యే చేసి చూపిస్తున్నాడని పామిడి పట్టణంలో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు అనంతరం తెదేపా నాయకులు ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుండి వైసీపీ నాయకులు గుమ్మనూరు జయరాం పై అసత్య ఆరోపణలు చేస్తున్నారన పామిడి లో నూతన కూరగాయల మార్కెట్ పై అసత్య చేస్తున్నారు మీరు అలాంటి అసత్య ఆరోపణలు చేసే ముందు మీరు కూడా గతంలో చాలామంది ఎమ్మెల్యేలు ఉన్నారు కానీ మా నాయకుడు అభివృద్ధి చేసి చూపిస్తుంటే లేనిపోని ఆరోపణ చేయడం మీ విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. మీకు దమ్ముంటే ఎవరి హయాంలో పామిడి పట్టణం లో అభివృద్ధి పనులు జరిగాయో బహిరంగ చర్చకు రావాలని టీడీపీ నాయకులు సవాల్ విసిరారు ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్తిరిమల ప్రభాకర్ చౌదరి గౌస్ పీరా మాజీ ఎంపీటీసీ లు జింకల సంజీవ రాజేష్ నాయక్, మైనార్టీ అధ్యక్షుడు కొట్టం మాలిక్ ఎంపీటీసీ మహేష్ నల్ల బూతుల శ్రీనివాసులు సుంకప్ప సురేష్ రెడ్డి, జై కుమార్, మజ్జిగ చంద్ర,హమాలి గోపాల్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### విద్యార్థి ని చితకబాదిన

# ఉపాధ్యాయురాలు

**శారద విద్యా పీఠం పాఠశాలలో రెండవ తరగతి చదువుతున్న విద్యార్థి**

**ఈ ఘటనపై విచారణ జరిపి, పాఠశాల గుర్తింపును రద్దు చేయాలి**

**పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ**

**నంద్యాల టౌన్ ఫిబ్రవరి 21 సూర్యా న్యూస్** పట్టణంలోని ఫరూక్ నగరలో ఉన్న శారద విద్యాపీఠం స్కూల్ నందు చదువుతున్న విద్యార్థి షైక్ మహమ్మద్ అజిజుల్లను టీచర్ విచక్షణారహితంగా చితకబాదిన ఘటన శుక్రవారం నాడు జరిగింది. పాఠశాలలో విద్యార్థుల పట్ల విచక్షణ రహితంగా వ్యవహరిస్తున్న పాఠశాల యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేసి,తక్షణమే ప్రభుత్వ గుర్తింపును రద్దు చేయాలని విద్యార్థి సంఘంగా డిమాండ్ చేస్తున్నామన్నారు .నంద్యాల పట్టణంలో శారద విద్యాపీఠం పాఠశాలలో జరుగుతున్న ఘటనపై విద్యాశాఖ అధికారులు అలసత్యం వహించడం దారుణమని అన్నారు. తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు ఈ ఘటనపై విచారణ జరిపి పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు, అన్ని విద్యార్థి సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.





### గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలవేసి

# నివాళులర్పిస్తున్న ప్రిన్సిపల్ సిబ్బంది

**రుద్రవరం ఫిబ్రవరి 21 సూర్య న్యూస్** రుద్రవరం ఆదర్శ పాఠశాల లో అంతర్జాతీయ మాతృభాష వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల ప్రధాన





చార్యులు సంగెపు నాగేశ్వరరావు మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి పంతులు మాతృభాషకు ఎనలేని సేవ చేశారని కొనియాడారు, అంతేకాకుండా మాతృభాష ఎంతో గొప్పదని మాతృభాష నేర్చుకున్న వారు ఏ భాష అయినా ఎంతో సులువుగా నేర్చుకోగలరని తెలియజేశారు అనంతరం తెలుగు ఉపాధ్యాయులు జె కిరణ్ కుమార్ ఎన్ వెంకట రమణ తెలుగు గొప్పదనాన్ని గురించి తెలుగు సంస్కృతి సంప్రదాయాల గురించి పిల్లలకు చక్కగా వివరించారు ఈ కార్యక్రమంలో పిల్లలు ఎంతో ఆసక్తిగా పాల్గొని చక్కని ఆదర్శ నమూనాలు తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని ప్రధానాచార్యులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు అందరూ కలిసి జయప్రదం చేశారు.

# రీ సర్వే పనులు పకడ్బందీగా చేపట్టండి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల/ఉయ్యాలవాడ ఫిబ్రవరి 21 సూర్య న్యూస్** భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా రీ సర్వే పనుల ప్రక్రియను పక్కాగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మండల, గ్రామస్థాయి సర్వేయ ర్లు, వీఆర్వోలను ఆదేశించారు. శుక్రవారం ఉయ్యాలవాడ మండలం ఎస్ కొత్తపల్లి, అల్లూరు గ్రామాలలో జరుగు తున్న రీసర్వే పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ గ్రామ సరిహద్దులు, బ్లాక్ సరిహద్దులు రీఫిక్స్ అనంతరం వారం రోజులు ముందస్తుగా రైతులకు నోటీసులు జారీ చేసిన తర్వాతే రీ సర్వే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సర్వే అధికారులను ఆదేశించారు. ఎస్ కొత్తపల్లి గ్రామంలోని రైతుల పొలాల్లో నిర్వహిస్తున్న సర్వే పనుల వివరాలు అడిగి తెలుసుకుంటూ భూముల రికార్డులను, భూ కొలతలను పరిశీలించారు. పొలంలో ఉన్న రైతులతో కలెక్టర్





మాట్లాడుతూ కొలతల ప్రకారం సర్వే చేస్తున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మొత్తం 975.45 ఎకరాల విస్తీర్ణానికి గాను 657.64 ఎకరాల సర్వేను ఇప్పటివరకు పూర్తి చేశామని మిగిలిన 315.76 ఎకరాల విస్తీర్ణాన్ని సర్వే చేయాల్సి ఉందని ల్యాండ్ అండ్ సర్వే ఏడి జయరాజు కలెక్టర్ కు నివేదించారు. ఒక్కో గ్రామానికి 7 బ్లాక్లుగా విభజించి రోజుకు 20 నుంచి 25 ఎకరాలు సర్వే చేసేలా ప్రణాళిక చేశామన్నారు. మండల సర్వేయర్తో పాటు గ్రామ సర్వేయర్లతో రెండు టీమ్లుగా ఏర్పాటు చేసి రైతుల సమక్షంలో రోవర్తో భూ రీసర్వే చేస్తున్నామని సర్వే ఎడి కలెక్టర్ కు వివరించారు. పెండింగ్ లో ఉన్న 315.76 ఎకరాల విస్తీర్ణ రీ సర్వే ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రీసర్వే అనంతరం రైతుల భూములుకు హద్దులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రీ సర్వే వల్ల పొలాల హద్దులను సరిచూసుకోవడమే కాక రైతులకు మేలు జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ..
# మాతృభాషా దినోత్సవ వేడుకలు

**పెదపూడి ఫిబ్రవరి 21సూర్య న్యూస్:** కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లల మామిడాడ ద్వారంపూడి కాశీరత్నం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో



అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎన్ని భాషలలో ప్రావీణ్యం సంపాదించిన కష్ట వచ్చినప్పుడు మాతృభాష మాత్రమే బయటకు వస్తుందని పురాణాల్లో అనేక కథలు ఉన్నాయని మాతృభాషను గౌరవించడం అంటే తల్లిని గౌరవించడమే అని దేశభాషలందు తెలుగు లెస్స అని ఆయన అన్నారు ఈ సందర్భంగా ఒక సేవ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల తెలుగు ఉపాధ్యాయులైన పద్మావతి జయలక్ష్మి లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ ప్రతినిధులు తోటి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కోవూరునియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ
# ఐటి అధ్యక్షులుగా ఏడు గుండ్ల శశి రెడ్డి



**కోవూరు ఫిబ్రవరి 21 సూర్య న్యూస్** కోవూరు నియోజకవర్గం మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీమంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు నల్లపురెడ్డి ప్రసన్ కుమార్ రెడ్డి సహకారంతో కోవూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐటీ విభాగ అధ్యక్షులు గా నియమితులైన ఏడు గుండ్ల.శశి రెడ్డి నామీద నమ్మకం ఉంచి నాకు పదవి ఇచ్చినటువంటి మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి కి, మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# బీసీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

**గుంతకల్లు ఫిబ్రవరి 21 సూర్య న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అదేశాల మేరకు బి.సి. కార్పోరేషన్ ద్వారా నిరుద్యోగులకు ఉపాది అవకాశాల కోసం బ్యాంకుల ద్వారా సబ్సిడీ




ఋణాలు మంజూరు చేయుటకు నిర్ణయించారు. సదరు బిసి కార్పోరేషన్ అనంతపురం జిల్లా వారి ఉత్తర్వుల ప్రకారం గుంతకల్లు పురపాలక సంఘం పరిధిలో నివసిస్తున్న బిసి/ఈ బీసీ/కాపు/కమ్మ/ ఆర్యవైశ్య/ బ్రాహ్మణ కులాల వారు https://apobmms.apcfss.in/ సైట్ నందు దరకాస్తులు ఆన్ లైన్ చేసుకొన్న వారికి వార్డు ల వారిగా 1 వ వార్డు నుండి 20 వార్డు వరకు ధరకాస్తు చేసుకున్న వార్డులలోని లబ్దిదారులకు ఇంటర్వ్యూలు ఉ. 10.00 గం.ల నుండి మ.1.00 గం.ల వరకు మరియు మ.3.00 గం.ల నుండి సా.5.00 గం.ల వరకు విజయవంతంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి కమీషనర్, గుంతకల్లు పురపాలక సఘం వారు, బ్యాంకు మేనేజర్లు మరియు వారి సిబ్బంది, టౌన్ ప్రాజెక్టు ఆఫీసర్, సచివాలయ సిబ్బంది మరియు మెప్మా సిబంది పాల్గొనడం జరిగినది.

# కేవీకేలో వ్యవసాయ అధికారులకు శిక్షణ

**జగ్గయ్యపేట ఫిబ్రవరి21 సూర్య న్యూస్ :** జిల్లా వ్యవసాయశాఖ, గరికపాడు వ్యవసాయ పరిశోధన స్థానం సంయుక్తంగా నిర్వహించే ఫిబ్రవరి నెల శిక్షణ మరియు సందర్శ



కార్యక్రమం గరికపాడు డాక్టర్ కే ఎల్ రావు కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే)లో శుక్రవారం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం, గరికపాడు ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కృష్ణంరాజు, జిల్లా వ్యవసాయ అధికార ప్రతినిధ. రత్నశ్రీ, కృషి విజ్ఞాన కేంద్ర, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ అచ్యుత్ రాజు,వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఆరు వ్యవసాయ డివిజెన్ల నుంచి వచ్చిన సహాయ వ్యవసాయ సంచాలకులు పాల్గొన్నారు. వరి, మొక్కజొన్న,మిరప,జొన్న తదితర పంటల సస్య రక్షణ గురించి శిక్షణలో పాల్గొన్న వారికి వివరించారు.

## కృష్ణుని పాలెం గ్రామంలో
# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

### కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిని బలపరచండి
### పేరాబత్తుల విజయానికై పిలుపునిచ్చిన క్లస్టర్ ఇంచార్జ్ కన్నబాబు

**తూర్పుగోదావరి /గోకవరం ఫిబ్రవరి 21 సూర్య న్యూస్:** కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయం కోసం ప్రతి ఒక్కరూ శ్రమించాలని కూటమి




నాయకులకు పిలుపునిచ్చిన క్లస్టర్ ఇంచార్జ్ కన్నబాబు. కృష్ణుని పాలెం గ్రామంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి 46వ, 47వ బూత్ ఇంచార్జ్ లు బద్దిరెడ్డి బాబి ,బత్తుల శ్రీరంగదరుడు (ఎస్ బాబు) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వీరి ఆధ్వర్యంలో టిడిపి టెలిగ్రామ్ బాట్ లో ఓటర్ల నమోదు ప్రక్రియ అప్డేట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జ్ కన్నబాబు మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆదేశాల మేరకు పేరా బత్తుల రాజశేఖరంనకు మొదటి ప్రాధాన్యత ఓటు పడేవిధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన నాయకులను కోరారు. మొదటి ప్రాధాన్యత ఓటు ఏ విధంగా వేయాలో గ్రాడ్యుయేట్స్ కి వివరించిన కన్నబాబు. ఈ కార్యక్రమంలో కిషోర్,పాలాడి శ్రీనివాసరావు, బద్దిరెడ్డి రవి, గెడ్డం బాబు, మోర్త చిట్టిబాబు, గున్నూరి లాజరు, మండిగ గంగాధర్, మండిగ బాలాజీ, కొంగరపు రాజు, సిద్ధ సురేష్, మండిగ కోదండ , దీపు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 23 న నిర్వహించనున్న ఏపీపీఎస్సీ గ్రూప్ -2 పరీక్షా కేంద్రాల్లోకి
# మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతింపబడవు

### ఉ.10గం.ల నుండి మధ్యాహ్నం 12.30 గం.ల వరకు పేపర్-1...
### మధ్యాహ్నం 3గం.ల నుండి సా.5.30 గం.ల వరకు పేపర్-2 :జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య

**కర్నూలు ఫిబ్రవరి 21 సూర్య న్యూస్ :** ఈ నెల 23 న నిర్వహించనున్న ఏపీపీఎస్సీ గ్రూప్ -2 మెయిన్స్ రాత పరీక్ష సందర్భంగా పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతింపబడవని జాయింట్ కలెక్టర్ మరియు గ్రూప్- II పరీక్షల కో ఆర్డినేటింగ్ ఆఫీసర్ డా.బి.నవ్య,శుక్రవారం నాడు ఒక ప్రకటన ద్వారా అభ్యర్థులకు విజ్ఞప్తి చేశారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, టాబ్లెట్స్, ఐ ప్యాడ్స్,స్మార్ట్ వాచ్, డిజిటల్ వాచ్, కాల్కులేటర్స్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలు ఏవీ తీసుకురా కూడదని జేసీ విజ్ఞప్తి చేశారు.. అనలాగ్ వాచ్ లు మాత్రమే అనుమతించ బడతాయన్నారు. అభ్యర్థులు గెజిటెడ్ అధికారి ధ్రువీకరించిన 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలను కచ్చితంగా తీసుకురావాలని తెలిపారు. హాల్ టికెట్ తో పాటు ఒరిజినల్ ఫోటో ఐడి కార్డు(ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడి కార్డ్ వంటివి) ను తప్పనిసరిగా తీసుకురావాలన్నారు .ఈనెల 23 వ తేదీన ఏపీపీఎస్సీ గ్రూప్- 2 పరీక్షలకు సంబంధించి ఉ.10గం.ల నుండి





మధ్యాహ్నం 12.30 గం.ల వరకు పేపర్-1, మధ్యాహ్నం 3గం.ల నుండి సా.5.30 గం.ల వరకు పేపర్-2 పరీక్షలు జరుగుతాయని, అభ్యర్థులు ఉదయం జరిగే పరీక్షలకు 9.45 గంటల లోపు మధ్యాహ్నం జరిగే పరీక్షలకి 2.45 గంటల లోపు హాజరు కావాలని జేసీ తెలిపారు. శారీరక వైకల్యం ఉన్నవారికి స్క్రైబ్ సౌకర్యం ఉందని, అందుకు సంబంధించి ప్రభుత్వ ఆరోగ్య సంరక్షణ సంస్థ చీఫ్ మెడికల్ ఆఫీసర్ లేదా సివిల్ సర్జన్ లేదా మెడికల్ సూపరిండెంట్ నుండి పొందిన ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించా లని జేసీ తెలిపారు. అభ్యర్థుల సౌలభ్యం కోసం కలెక్టరేట్లో హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఏవైనా సందేహాలు ఉంటే 08518-277305 నంబరుకు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు.. ఈ నంబర్ ఉదయం 10 గంటలనుండి సాయంత్రం ఐదు గంటల వరకు అందుబాటులో ఉంటుందని జాయింట్ కలెక్టర్ సూచించారు.

## బహిరంగ ప్రదేశాల్లో...
# చెత్తాచెదారం వెయ్యరాదు

### గ్రామపంచాయతీ కార్యదర్శి నాగేశ్వరావు

**ఎటపాక ఫిబ్రవరి 21 సూర్య న్యూస్ :** బహిరంగ ప్రదేశాల్లో చెత్తాచెదారం, కోడి వ్యర్ధాలను వెయ్యరాదని, అలా వేసిన వారు శిక్షాహరుల్లని పురుషోత్తపట్నం గ్రామపంచాయతీ



కార్యదర్శి నాగేశ్వరావు అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామ పరిధిలో గల శ్రీరామనగరం కాలనీ, సెంటెన్స్ పాఠశాల రోడ్లకు ఇరువైపులా వైపుల సూచిక బోర్డులను గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లకు ఇరువైపులా, బహిరంగ ప్రదేశాల్లో చెత్తాచెదారాన్ని, ముఖ్యంగా కోడి వ్యర్ధాలను వేయడం వల్ల రహదారి లో ప్రయాణించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, శ్రీరామ్ నగర్ కాలనీ వద్దా షాపులు ఎదురుగా చెత్తాచెదాలని వేయడం వల్ల దుర్వాసన వస్తుందని, దానివల్ల రోగాల బారిన పడే అవకాశం ఉందని ఆయన అన్నారు. బహిరంగ ప్రదేశంలో వేసిన వారు శిక్షకు గురవుతారని,నిఘా యంత్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, చదరం వేసేవారు గమనించగలరని ఆయన తెలిపారు.

## బిసి రుణాల లబ్దదారులకు బ్యాంక్ అధికారులచే
# ఇంటర్వ్యూలు : ఎంపీడీవో గిడ్డయ్య

**చిన్న గొట్టిగల్లు ఫిబ్రవరి 21 సూర్య న్యూస్** మండలం లోని బిసి కాపు కమ్మ సామాజిక అభ్యర్థులు ప్రభుత్వం సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న 126 మంది అభ్యర్థులు శుక్రవారం ఎంపీడీవో గిడ్డయ్య ఆధ్వర్యంలో బ్యాంక్ అధికారులు సమక్షంలో లబ్దదారులకు





ఇంటర్వ్యూలు నిర్వహించారు. చిన్నగొట్టిగల్లు మండలానికి 35 యూనిట్లు మంజూరుకు 126 మంది అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు చిన్నగొట్టిగల్లు యూనియన్ బ్యాంక్ 49 దరఖాస్తులుచిన్న గొట్టిగల్లు సప్తగిరి బ్యాంకు 11 దరఖాస్తులు భాకరాపేట సప్తగిరి బ్యాంకు 34 దరఖాస్తులు దరఖాస్తులుభాకరాపేట కెనరా బ్యాంక్ 11.మంజూరు అయినట్లు చిన్న గొట్టిగల్లు ఎంపీడీవో గిడ్డయ్య తెలిపారు అంతేకాకుండా అర్హత గల అభ్యర్థులకు బ్యాంక్ అధికారులు రుణాలు మంజూరు చేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపర్డెంట్ అధికారి సతీష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్, డీజిల్ అసిస్టెంట్ వెంకటేశ్వర్ రెడ్డి మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీల ఆకలి తీర్చడం ఎంతో ఆనందం

### లేపాక్షి ఆలయ ఛైర్మన్

**హిందూపురం ఫిబ్రవరి 21సూర్య న్యూస్** స్థానిక నియోజకవర్గం లేపాక్షి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి వారం జరిగే పరీక్షలకు విచ్చేసిన గర్భిణీ మహిళలకు కీ,, శే,, రమామణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో,ట్రస్ట్ అధినేత, సమాజ సేవకులు,లేపాక్షి ఆలయ కమిటీ ఛైర్మన్ కరణం శ్రీ రమానందన్ శుక్రవారం దాదాపు 60మంది మహిళలకు ఉచిత%శీ%గా పౌష్టికాహారం అందజేసే కార్యక్రమం ప్రతి వారం లాగే యథా విధిగా నిర్వహించడం జరిగింది.కరణంరమానందన్ వారి తల్లి పేరు మీద మాతృమూర్తులకు భోజనం ఉచితంగా అందజేయడం నాకు అనందం గా ఉంది అని అయన సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర డాక్టర్లు, వైద్య సిబ్బంది, గర్భిణీ మహిళలు, చైర్మన్ రమానందన్ మిత్రమండలి సభ్యులు గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ గా
# మాజీ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు

**కాకినాడ బ్యూరో ఫిబ్రవరి 21సూర్య న్యూస్ :** మాజీ మంత్రి మరియు కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే కాకినాడ జిల్లా అధ్యక్షుల కురసాల కన్నబాబు ని ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్






కోఆర్డినేటర్ గా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నియమించిన సందర్భముగా మర్యాద పూర్వకముగా వారిని కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలియజేయడం జరిగినది. అనంతరం మాజీ మంత్రి తుని మాజీ శాసన సభ్యులు దాడిశెట్టి రాజా ని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కాకినాడ జిల్లా అధ్యక్షులుగా నియమించిన సందర్భముగా వారు కురసాల కన్నబాబు ని మర్యాదపూర్వకముగా కలవడానికి వచ్చిన సందర్భముగా వారికి శాలువా కప్పి పుష్ప గుచ్ఛముతో అభినందనలు తెలియజేయడం జరిగినది. ఈ సందర్భముగా దాడిశెట్టి రాజా మాట్లాడుతూ జగన్ ఎంతో నమ్మకముతో నాకు ఇచ్చిన ఈ బాధ్యతలు కార్యకర్తలు, నాయకులు మరియు నియోజకవర్గకో-ఆర్డినేటర్ల తో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థల అధ్యక్షులతో సమన్వయం చేసుకొని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాకినాడ జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందని ఈ సందర్భంగా ఆయన పత్రిక ప్రతినిధులతో అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లి రాజబాబు యాదవ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ కాకినాడ జిల్లా అధ్యక్షులు, కాకినాడ స్మార్ట్ సిటీ మాజీ చైర్మన్ మరియు బీసీ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ మంత్రాలయం నియోజవర్గం ఇంచార్జ్...
# ఎన్.రాఘువేంద్ర రెడ్డి జన్మదిన వేడుకలు

**మంత్రాలయం ఫిబ్రవరి 21 సూర్య న్యూస్** నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి జన్మదిన వేడుకలు సొంత గ్రామమైన మాధవరంలో అంగరంగ వైభవంగా జరిగాయి. మంత్రాలయం నియోజకవర్గం లో ఉన్న కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున మంత్రాలయం ఇంచార్జ్ కార్యాలయంకు చేరుకొని జన్మదిన వేడుకలను తెలియచేస్తూ పూలమాల శాలువాలతో ఘనంగా జన్మదిన వేడుకలు తెలియచేసి అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 250 మందికి పైగా రక్తదానం అందించి రాఘవేంద్ర రెడ్డి పైన తమ అభిమానాన్ని చాటి చెప్పారు.



మంత్రాలయం లో ఉన్న శాంతి ధామ వృద్ధాశ్రమం లో పండ్లు, బ్రెడ్లు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# ఘనంగా మాతృభాష దినోత్సవం

**రైల్వే కోడూరు ఫిబ్రవరి 21 సూర్య న్యూస్:** రిషి ఈఎం యూపీ స్కూల్ ఓబులవారిపల్లె నందు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు కరస్పాండెంట్



తోట యువరాజ తెలియజేయడం జరిగినది కరస్పాండెంట్ మాట్లాడుతూ మనిషి జీవితంలో మొదటి నేర్చుకునేది మాతృభాష తల్లి ఒడి బిడ్డకు తొలి బడి తన తల్లి ఎవరు చెప్పకుండానే అమ్మ అని బిడ్డ ఏ విధంగా పిలుస్తాదో మాతృభాష కూడా అలాంటి మాతృభాష విద్యార్థులకు సహజంగా వస్తుందని ఆయన తెలియజేయడం జరిగినది మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు మాతృభాషలో ఎలా మాట్లాడాలి ఏ విధంగా మాట్లాడాలి అనే దాని గురించి స్పష్టంగా తెలియజేయడం జరిగినది ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించుకోవాలని ఐక్యరాజ్యసమితి తెలియజేయడం జరిగినది ఇది 2002 సంవత్సరం నుండి జరుపుకోవడం ఆనవాయితీ జరుగుతుంది హెచ్ఎం దామోదరవల్లి మాట్లాడుతూ విద్యార్థులకు తల్లి భాష అయినటువంటి మాతృభాష తెలుగు ఎంతో గొప్పనైనదని దేశభాషలందు తెలుగు లెస్స అని ఆమె తెలియజేయడం జరిగినది తెలుగు భాషలోని తీయదనాన్ని భవిష్యత్ తరాలకు అందించాలని ఆమె కోరడమైనది మాతృభాషను కాపాడుకుని భవిష్యత్ తరాల వారికి అందించాలని ఆమె తెలియజేసింది మాతృభాషలోని కమ్మదనం మాతృభాషలో పుస్తకాలను చదవాలని ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు సూచించింది మాతృభాష అంటే అమ్మ భాష అని గుర్తించుకోవాలని తెలియజేయడం జరిగినది తదనంతరం విద్యార్థులకు తెలుగు పద్య పోటీలను నిర్వహించి బహుమతులను అందించడం జరిగినది తెలుగు తల్లి వేషధారణ వేయించి తెలుగును గురించి ప్రత్యేకంగా తెలియజేయడం జరిగినది.

## ఉపాధి హామీ కూలీల
# పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 21 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని ఉపాధి హామీ కూలీలు చేస్తున్న పనులు దగ్గరకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన



కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి మండల కార్యదర్శి నాగ లింగమయ్య కూలీల దగ్గరకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా ఎం. కృష్ణమూర్తి మాట్లాడుతూ బుక్కరాయ సముద్రంలో జనవరి నెలలో చేసినటువంటి పనులు సుమారుగా నాలుగైదు వారాల బిల్లులు ఇప్పటికీ చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని చేసిన పనులకు బకాయిలు బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు అలాగే ఎండలు మండుతున్న సందర్భంగా పనులు దగ్గర కనీస సౌకర్యాలు టెంటూ నీడ నీళ్లు మెడికల్ కిట్టు ఏర్పాటు చేయాలన్నారు పనిముట్లు గడ్డపార పారా గంప ఉచితంగా ఇవ్వాలని చేసిన పనులకు వారం వారం బిల్లులు చెల్లించాలని ఉపాధి హామీ చట్టంలో వస్తున్న మార్పులపై ఎప్పటికప్పుడు ఉపాధి హామీ కూలీలకు మేట్లకు అవగాహన సదస్సులు నిర్వహించాలని ప్రతి శుక్రవారం నిర్వహించే గ్రామసభలు గ్రామాలలో రెగ్యులర్గా నిర్వహించాలని తెలియజేశారు వంద రోజులు పూర్తి చేసుకున్న కుటుంబాలకు అదనంగా 50 రోజులు పని దినాలు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో కల్పించాలని జిల్లా వ్యాప్తంగా 21వ తేదీ నుంచి మార్చి రెండవ తేదీ వరకు ఉపాధి హామీ పనులు దగ్గర కు పర్యటనలు చేసి గ్రామాలలో కూలీల సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందన్నారు సమస్యల పరిష్కారం కోసం మార్చి మూడో తారీఖున ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నాలు నిర్వహిస్తామని అప్పటికి సమస్యలు పరిష్కారం కాకపోతే మార్చి 12వ తేదీ చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బాల,యాగంటి రాజు ఈశ్వరమ్మ అరుణ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ముస్లిం క్రిస్టియన్ సమాజానికి కేటాయించిన..
## స్థలాన్ని పరిశీలించిన జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల ఫిబ్రవరి 21సూర్య న్యూస్** పట్టణం లోని నందమూరి నగర్ వైఎస్సార్ నగర్ నందు నివసిస్తున్న దాదాపు 20 వేల మంది ప్రజల కొరకు హిందూ ముస్లిం క్రిస్టియన్





సమాజానికి కేటాయించ బడ్డ స్మశాన వాటిక స్థలాన్ని వార్డు ఇంచార్జి దేరెడ్డి శివనాగిరెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో నందమూరి నగర్ వైయస్సార్ నగర్ ప్రాంత అభివృద్ధిని గాలికి వదిలేయడంతో ఈ ప్రాంతంలో కనీస మౌలిక వసతులు లేక రోడ్లు , డ్రైనేజీ వ్యవస్థ త్రాగునీరు సౌకర్యం లేక, వీధి దీపాలు లేకపోవడంతో ఇక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారన్నారు. నంద్యాలలో తెలుగుదేశం పార్టీ గెలిచిన వెంటనే మంత్రివర్యులు ఎన్ఎండి ఫరుక్ గారి చొరవతో నందమూరి నగర్ మరియు వైఎస్ఆర్ నగర్ ప్రాంతంలో రోడ్లు , డ్రైనేజీని వ్యవస్థను సరిదిద్దేందుకు శంకుస్థాపన చేసి శరవేగంగా పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వార ఇక్కడి వేలాది ప్రజల కొరకు కేటాయించిన హిందూ , ముస్లిం , క్రిస్టియన్ స్మశానవాటిక స్థలాన్ని పరిశీలించి, గత పాలకులు ఈ స్థలాన్ని కనీసం సర్వే జరిపి సరిహద్దులు కూడా వేయ్యలేని దయనీయ పరిస్థితిలో ఉండిపోయారన్నారు. తద్వారా ఈ ప్రాంతంలో దాదాపు 20,000 మంది హిందూ , ముస్లిం , క్రిస్టియన్ సోదరులు ఇండ్లలో ఎవరైనా చనిపోతే వారి మృతదేహాన్ని తీసుకొని ఎక్కడో పట్టణంలోని దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు.ఈ పరిస్థితిని చూసి చలించిపోయి ఎన్ఎండి ఫిరోజ్ అక్కడికక్కడే ప్రభుత్వాధికారులకు ఈ సమస్యను తెలియజేసి తక్షణం ఈ స్మశాన వాటిక స్థలాన్ని సర్వే చేయించి హిందూ , ముస్లిం , క్రిస్టియన్ సోదరులకు సమానంగా విభజించి వారికి ప్రహరీ గోడలు నిర్మించి హక్కు పత్రాన్ని అందించాలని కోరారు. అదేవిధంగా రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ దృష్టికి తీసుకువచ్చి ఈ సామూహిక స్మశాన వాటికను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఇక్కడి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకుంటామని హామీనిచ్చారు. అదేవిధంగా నందమూరి నగర్ మరియు వైయస్సార్ నగర్ ప్రాంతాన్ని పట్టణానికి తగ్గట్టు అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని వారికి తెలిపారు.ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు, పాస్టర్లు, మౌలానాలు ముస్లిం సోదరులు,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏర్పాట్లను పరిశీలించిన ఈఓ ఎమ్. శ్రీనివాసరావు

**శ్రీశైలం(దేవస్థానం) ఫిబ్రవరి 21 సూర్య న్యూస్ :** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా చేయబడిన







ఆయా ఏర్పాట్లను శుక్రవారం కార్యనిర్వహణాధికారివారు పరిశీలించారు. దర్శనం క్యూలైన్లు, శివదీక్షా శిబిరాలు, పార్కింగు ప్రదేశాలు, 30 పడకల వైద్యశాల మొదలైన వాటిని సందర్శించారు.క్యూలైన్ పరిశీలన సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా దర్శనం క్యూలైన్ నిర్వహణ ఉండాలని క్యూకాంప్లెక్స్ మరియు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఎటువంటి అంతరాయం లేకుండా క్యూలైన్లలో నిరంతరం అల్పాహారం, మంచినీరు బిస్కెట్ల పంపిణీ ఉండాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.క్యూలైన్లోని నిర్దిష్ట ప్రదేశాలలో ఏర్పాటు చేయబడిన వాటర్ పాయింట్లకు నిరంతరం నీటిసరఫరా ఉండాలన్నారు.దివ్యాంగులకు, చంటిబిడ్డ తల్లులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా క్యూ కాంప్లెక్స్ లోని శౌచాలయాల శుభ్రతపట్ల ప్రత్యేకశ్రద్ధ కనబర్చాలన్నారు. అన్నీ శౌచాలయాలలో కూడా ఎటువంటి అంతరాయం లేకుండా నిరంతరం నీటిసరఫరా ఏర్పాటు ఉండాలన్నారు. ఆ తరువాత శివదీక్షా శిబిరాలను సందర్శించారు. శివదీక్షా శిబిరాల పరిశీలనలో భాగంగా పలువురు శివదీక్షాభక్తులతో సంభాషిస్తూ దేవస్థానం ఏర్పాటు చేసిన ఏర్పాట్లపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం పలు పార్కింగ్ ప్రదేశాలను సందర్శించారు. పార్కింగు ప్రదేశాలలో తగు విధంగా లైటింగు ఏర్పాట్లు ఉండాలన్నారు. తరువాత ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వద్ద ఏర్పాటు చేయబడిన 30పడకల వైద్యశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి వైద్యులతో మాట్లాడుతూ వైద్యశాలలో తగినంత మేరకు అవసరమైన ఔషధాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా గుండెజబ్బులు మొదలైన వాటికి సంబంధించి అత్యవసరమైన ఔషధాలను అందుబా టులో ఉంచుకోవాలన్నారు. ఈ పరిశీలనలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు ఎం. నరసింహారెడ్డి, సహాయ కార్యనిర్వహణాధికారి ఎం. హరిదాసు, సంబంధిత పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివారం ఉచిత మెగా మెడికల్ క్యాంప్

**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 21 సూర్య న్యూస్ :** సద్భావన సేవా సంఘం మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్, మన ప్రజాసేవాసమితి వారి సంయుక్త ఆధ్వర్యంలో 23వ తేదీ ఆదివారం ఉచిత మెగా మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నామని మన ప్రజాసేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.డి. అయూబ్ ఖాన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 8 గంటల నుంచి 7/3054-ఎ, శ్రీనివాసనగర్, ఎన్జీవో ఆఫీసు ప్రక్కన వీధి, అనిల్ గ్యాస్ ప్రక్కనవీధిలో జరిగే ఈ శిబిరంలో ముఖ్య అతిథిగా మాజీ మునిసిపల్ చైర్మెన్ వి.యస్. ముక్తియార్, మునిసిపల్ కమీషనర్ మల్లికార్జున, మూమెంట్ ఫర్ పీస్ %డ% జస్టిస్, రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్, వైద్య శిబిరంలో డాక్టర్లు చిన్న పిల్లల వైద్యులు బి.నాగ రవీంద్ర, జనరల్ అండ్ డయాబెటిక్ స్పెషలిస్ట్ టి.శ్రీకాంత్, జమ్మలమడుగు మెడికల్ ఆఫీసర్ షమనాజ్, దంత వైద్యులు యం. శ్రావణ్ కుమార్, ఫిజియోథెరపిస్ట్ వై. కరీముల్లా షా ఖాద్రి, భారత్ డయాగ్నోస్టిక్స్ ల్యాబ్ టెక్నీషియన్స్ ల్యాబ్ ఇబ్రహీమ్, ఖాశీం విచ్ చేస్తున్నారని వివరించారు. బి.పి, షుగర్, జనరల్ చెకప్ మరియు చిన్నపిల్లలకు ఆరోగ్య సలహాలు, సూచనలు ఉచిత మందుల పంపిణీ వుంటుందని తెలిపారు. కావున ప్రజలు ఈ ఉచిత మెగా వైద్య శిబిరమునకు విచ్చేసి మీకు కావలసిన చెకప్లు, ఆరోగ్య సలహాలు చేయించుకొని మరియు తగిన మందులను తీసుకోవాలని కోరారు.

## హైకోర్టు ఆదేశాలను..
# బేఖాతర్ చేస్తున్న అధికారులు..!

**లబోదిబోమంటూ మీడియా ముందు ఆవేదన**

**వ్యక్తం చేసిన బాధితులు రాజమోహన్ రెడ్డి సుభాన్**

**రైల్వే కోడూరు ఫిబ్రవరి 21 సూర్య న్యూస్:** మండల పరిధిలోని ఓవనపల్లి కొత్తపల్లి గ్రామంలో 2016 సంవత్సరం నుండి బాధితులు రాజమోహన్ రెడ్డి, సుభాన్ చెరో 7



ఎకరాల పూర్వీకుల నుండి వచ్చే వ్యవసాయ సాగుభూమికి వెళ్లే రస్తా కబ్జాకి గురవడంతో సాగుకు నోచుకోలేక లబోదిబోమంటూ గౌరవ హైకోర్టును 2016లో బాధితులు ఆచరించడం జరిగిందన్నారు మీడియా ముందు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు బాధితుల వివరాల మేరకు 2016 సంవత్సరం లో కొత్తపల్లిలోని అగ్ర వర్ణ సామాజిక వర్గానికి చెందిన కొంతమంది భూస్వాములు తమ స్వలాభం కోసం పూర్వీకుల నుండి వచ్చే బండ్లబాట రస్తాను కబ్జా చేసి వారి పొలంలో నుండి వస్తాను మళ్లీ ఇచ్చి బాధితులకు రస్తా లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు అంతేకాకుండా ఈ 14 ఎకరాలే కాకుండా సుమారు నాలుగు కుటుంబాల వ్యవసాయ సాగు భూములు ఉన్నాయని వారు ఈ భూకబ్జాదారుల వేదిబోలుకు తాళలేక బయటికి రావడం లేదని తెలియజేశారు 2016వ సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గౌరవ హైకోర్టును ఆశ్రయించడం జరిగిందని వాదోపవాదాలు జరిగిన పిమ్మట గౌరవ హైకోర్టు 2025 వ సంవత్సరం జనవరి 30వ తేదీన బాధితుల ఫిర్యాదులో పేర్కొన్నట్లు రస్తాకు సంబంధించిన బాధితులను పిలిపించి సమస్యను పరిష్కరించవలసిందిగా గౌరవ హైకోర్టు వెల్లడించినట్లు వారు మీడియా ముందు తెలిపారు ఈ విషయంపై సంబంధిత అధికారులను సంప్రదించగా త్వరలో మీ సమస్యను పరిష్కరిస్తామని తెలియజేశారని చెప్పారు ఈ విషయం తెలుసుకున్న భూకబ్జాదారులు గురువారం రాత్రి బాధిత కుటుంబ మహిళలపై దాడి చేశారని వెనివెంటనే దాడి విషయం రైల్వే కోడూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా విచారించి కేసు నమోదు చేస్తామని పోలీస్ అధికారులు తెలియజేసినట్లు బాధితులు మీడియా ముందు వారి బాధను వెలబుచ్చారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు గౌరవ హైకోర్టు తీర్పును శిరసావహిచ్చి మా యొక్క సమస్యను తీర్చాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## కాకినాడ ఐడిఏ ఆధ్వర్యంలో ఘనంగా...
# మాతృ భాషా దినోత్సవ వేడుకలు

**కాకినాడ బ్యూరో ఫిబ్రవరి 21సూర్య న్యూస్** శ్రీ ఐశ్వర్యాంబిక అమ్మ వారు వెలసిన శ్రీపీఠం లో కాకినాడ ఐడిఏ ఆధ్వర్యాన మాతృభాష దినోత్సవం సంధర్భంగా వేద పాఠశాల విద్యార్థుల




కు దంతాల సంరక్షణ పట్ల అవగాహన కల్పించి విద్యార్థులందరికీ పరీక్షలు నిర్వహించి టూత్ పేస్ట్ లు అందచేసారు. ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఏ అధ్యక్షులు డా వి వి రావు మాట్లాడుతూ" పళ్ళు శుభ్రపరచుకోవడం అంటే దంతాల ఉపరితలాల నుండి టార్టార్, కాలిక్యులస్, బాహ్య మరకలను తొలగించే ప్రక్రియ అని దీని వల్ల దంత క్షయం, చిగుళ్ల వ్యాధులు వచ్చే అవకాశం తగ్గుతుందని నోటి ఆరోగ్యం మెరుగౌతుందని చిగుళ్ళు ఆరోగ్యంగా ఉంటాయని అన్నారు. రోజుకు రెండుసార్లు పళ్ళు తోముకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులకు నోటి శుభ్రత మరియు బ్రష్ చేసుకునే విధానం, దంతాల మోడల్ మీద చేసి చూపించారు. డా. అడ్డాల మాట్లాడుతూ అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న ప్రపంచవ్యాప్తంగా నిర్వహించాలని 1999 నవంబరు 17న యునెస్కో ప్రకటించిందని ప్రపంచంలో భాషలన్నిటినీ రక్షించుకోవాలని భాషా సాంస్కృతిక వైవిధ్యాన్ని కాపాడుకోవడం ద్వారానేమనంజీవవైవిధ్యాన్నికాపాడుకోగలమని తెలిపారు. మనిషి జీవితంలో నేర్చుకునే మొదటిభాష మాతృభాష అని తల్లి ఒడే బిడ్డకు తొలిబడి అని అమ్మ మాటే మాతృభాష అని ప్రతి బిడ్డ అమ్మను కాపాడుకున్నట్టే మాతృభాషను కూడా కాపాడుకోవాలని కోరారు. జీవితంలో పైకి ఎదగాలంటే ఇతర భాషలను నేర్చుకోక తప్పదని కానీ వాటి ప్రభావం మాతృభాషపై పడకుండాచేసుకోవాలని మన మాతృభాషను రక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు.ఈ కార్యక్రమం లో ఆశ్రమ పాఠశాల వేద పండితులు శ్రీనివాస్ వరహాలరాజు డా. శ్రీవల్లి డా. సిరాజ్ వేద పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# దోమల నియంత్రణకు ఫాగింగ్

**- ఆలూరు సర్పంచ్ అరుణా దేవి**

**ఆలూరు (రూరల్) ఫిబ్రవరి 21 సూర్య న్యూస్:** పట్టణంలో పలు కాలనీలలో సర్పంచ్ అరుణాదేవి తెదేపా జిల్లా అధికార ప్రతినిధి బెంగళూరు కిషోర్ ఆయా కాలనీలలో దోమల



నియంత్రణ కొరకు దోమల నియంత్రణ పొగ ఫాగింగ్ను చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానికంగా ఉన్న ప్రజలు వారి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దీని ద్వారా దోమలు నియంత్రించుకో వచ్చునని అన్నారు. అలాగే కాలనీవాసులు డ్రైనేజీల లో సైతం ఎలాంటి పేపర్లు చెత్తాచెదారం వేయకుండా డ్రైనేజీలలోని మురుగునీరు ప్రవహించే విధంగా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది శానిటేషన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మరో ప్రాణం పోతేనే గాని మృతుడి కుటుంబానికి న్యాయం జరగదా

**బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు**

**రాయదుర్గం ఫిబ్రవరి21 సూర్య న్యూస్ :** నియోజకవర్గం లోని బొమ్మణహాల్ మండలం చంద్రగిరి గ్రామానికి చెందిన కృష్ణమూర్తి గత 3 నెలల కిందట హత్యగామింపబడ్డాడు.మరో ప్రాణం ఆ కుటుంబంలో పోతే గాని భూమి సర్వే చేసి న్యాయం చేయరా అంటూ బొమ్మనహల్ తాసిల్దార్ ను ఘాటుగా ప్రశ్నించాడు. సర్వేకి చలానా కట్టి ఆరు నెలలు గడుస్తున్నప్పటికీ సర్వే నిర్వహించకుండా అధికారులు మీనమేషాలు లెక్కిస్తుండడం ఏంటో అర్థం కావడం లేదన్నారు. శుక్రవారం బొమ్మల మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, మృతుడి కుటుంబ సభ్యుల సమక్షంలో భారీ ఎత్తున నిరసన ధర్నా చేపట్టారు. తాసిల్దార్ కార్యాలయం ముందు గంటపాటు బైఠాయించి హత్య గావించబడ్డ కృష్ణమూర్తి కుటుంబానికి భూమిని సర్వే చేసి తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నెలలు గడుస్తున్న భూమిని సర్వే చేసే విషయంలో అధికారుల నిర్లక్ష్య



ధోరణి అవలంబిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబంలో ఓ మహిళ తమకు న్యాయం చేయాలని కన్నీట పర్యంతంఅయింది.ఈ సందర్భంగా మృతుడి కృష్ణమూర్తి మరదలు శ్రీదేవి మాట్లాడుతూ సర్వే చేయమని చలన కట్టిన రెవెన్యూ అధికారులు సకాలంలో స్పందించపోవడంతో మా బావ హత్య గావింపబడ్డాడు. అప్పటినుండి సర్వే చేసి న్యాయం చేయమని రెవెన్యూ అధికారులను అభ్యర్తించినప్పటికి మాకు న్యాయం చేయడం లేదని ఆమె కన్నీటి పర్యంతం అయ్యింది.మా బావ హత్యగావింపబడి 3 నెలలు గడిచినా రెవెన్యూ అధికారులు కాలయాపన చేస్తూ మమ్మల్ని ఇబ్బందులను గురిచేస్తున్నారని వాపోయింది.ఇంతగా మహిళను క్షోభకు గురి చేస్తున్న అధికారుల నిర్లక్ష్యంపై ఓ స్థాయిలో విరుచుకుపడ్డారు. తాసిల్దార్ వెంటనే వచ్చి తమకు న్యాయం చేసే అంతవరకు ఇక్కడి నుంచి కదిలేదే లేదని భీష్మించారు. దీంతో తాసిల్దార్ స్పందిస్తూ వారంలో భూ సర్వే చేసి న్యాయం జరిగేలా తగు చర్యలు చేపడతానని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు.ఈ కార్యక్రమంలో నియోజక అధ్యక్షులు జయచంద్ర,కన్వీనర్ కృష్ణ,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు.

సూర్య
శనివారం 22 ఫిబ్రవరి, 2025

## రాజమండ్రి రూరల్ ఏం ఎస్ ఎల్ పాయింట్

# ఆకస్మిక తనిఖీ

**బియ్యం స్టాక్ కు సంబంధించి ప్రతి బస్తా 50 కేజీలు, గన్నీ బ్యాగు బరువు కాకుండా ఉండాలి**

**బఫర్ గోడౌన్ నుంచి వచ్చే స్టాక్ నిర్ధారణ చేసుకోవాలి :ఆర్డీవో కృష్ణ నాయక్**

**రాజమహేంద్రవరం (సిటీ) ఫిబ్రవరి 21సూర్య న్యూస్:** ఎం ఎస్ ఎల్ పాయింట్స్ నుంచి బియ్యం ప్రజా పంపిణీ కోసం సరఫరా చేస్తున్న దృష్ట్యా తూకం ఖచ్చితంగా ఉండేలా సరి






చూసుకోవాలని రెవిన్యూ డివిజన్ అధికారి ఆర్ కృష్ణ నాయక్ స్పష్టం చేశారు. శుక్రవారం సాయంత్రం రూరల్ పరిధిలోని పౌర సరఫరాల ఎం ఎస్ ఎల్ పాయింట్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో కృష్ణ నాయక్ మాట్లాడుతూ, ఎం ఎస్ ఎల్ పాయింట్ వద్ద ఉన్న బియ్యం స్టాక్ కు సంబంధించి ప్రతి బస్తా 50 కేజీలు, గన్నీ బ్యాగు బరువు కాకుండా ఉండాలన్నారు. సాధారణంగా గన్ని బ్యాగు బరువు 580 గ్రాములు ఉంటుందని తెలిపారు. పరిశీలన సమయంలో కొన్ని బియ్యం బస్తాల బరువు 50 కేజీలు, 49.800 కేజీలు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఏం ఎస్ ఎల్ పాయింట్ నుంచి చౌక ధరల దుకాణాలకి పంపిణీ చేసే విధానం లో గన్ని బ్యాగు బరువు కాకుండా 50 కేజీలు ఉండాలని తెలిపారు. బఫర్ స్టాక్ గోడౌన్ నుంచి తీసుకుని వచ్చే సందర్భం లో సరి చూసుకునే బాధ్యత ఎం ఎస్ ఎల్ పాయింట్ ఇంచార్జి దే అన్నారు. లోడ్ మొత్తం బరువును బట్టి స్టాక్ నమోదు చేయడం జరుగుతుందని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా రూరల్ తసీల్ధార్ కుమార్, ఎం ఎస్ ఎల్ పాయింట్ ఇంచార్జి డి టీ శ్రీనివాస్ , పౌర సరఫరాల సంస్థ అధికారులు సిబ్బంది ఉన్నారు.

# రాజ్యాంగంపై గౌరవం ఉంటే..!

**పులివెందుల ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డితో పాటు అతని పార్టీ**

**వైకాపా అసెంబ్లీకి రావాలి :ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**రాజమహేంద్రవరం (సిటీ) ఫిబ్రవరి 21 సూర్య న్యూస్:** రాజ్యాంగంపై గౌరవం ఉంటే



పులివెందుల ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డితో పాటు అతని పార్టీ వైకాపా ఎమ్మెల్యేలు కూడా అసెంబ్లీకి హాజరు కావాలని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాజ్యాంగ బద్ధంగా ప్రజా ప్రతినిధిగా ఎన్నికై ప్రజా సమస్యలపై చర్చిందేందుకు ఆయన అసెంబ్లీకి రాకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఏ సభ్యుడైనా స్పీకర్ అనుమతి లేకుండా 90 రోజుల పాటు అసెంబ్లీకి రాకపోతే అనర్హత తప్పదని, దానికి రాజ్యాంగబద్ధమైన ఆర్టికల్ ఉందని, ఇలా నలుగురు సభ్యులు అనర్హతకు గురయ్యారని గుర్తు చేశారు. అధికార మదంతో గత ఐదేళ్లు జగన్ వ్యవస్థలను నాశనం చేశాడని మండిపడ్డారు. జగన్ లాంటి వ్యక్తి రాజకీయాల్లో ఉండకూడదనే ప్రజలు ఎన్నికల్లో తిరస్కరించి ఇంట్లో కూర్చోబెట్టారని దుయ్యబట్టారు. రాష్ట్రానికి ఆదాయం తెచ్చే శాఖలను ఐదేళ్ల పాటు తాళం వేసిన వ్యక్తి ఇప్పుడు వారి గురించి మాటలాడటం విచిత్రంగా ఉందన్నారు. వ్యవసాయ శాఖలో ఒక్క సెంటు భూమిలో కూడా సాయిల్ టెస్టింగ్ చేయలేదని, వ్యవసాయాన్ని అటకమీద పెట్టిన జగన్ రైతులను దారుణంగా నష్టపరిచారని, వ్యవసాయ యాంత్రీకరణ పై కూడా ఒక్క రూపాయి ఖర్చు పెట్టలేదన్నారు.

## పరిశ్రమలు తీసుకొచ్చిన...

# ఘనత డాక్టర్ వైఎస్సార్

**టీడీపీ కూటమి ప్రభుత్వంలో ఉన్న పరిశ్రమలు మూతపడుతున్నాయి**

**ఉద్యోగాలు లేక నిరుద్యోగుల సంఖ్య పెరుగుతోంది**

**వైఎస్సార్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు జయకుమార్‌రెడ్డి**

**నెల్లూరు ఫిబ్రవరి 21 సూర్య న్యూస్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోకి రూ.వేలకోట్ల పెట్టుబడులతో అనేక పరిశ్రమలను తీసుకొచ్చి ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ కొన్ని లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన ఘనత దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డిదని వైఎస్సార్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు బి.జయకుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నెల్లూరునగరంలోని డైకస్‌రోడ్డులో ఉన్న పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఉమ్మడి నెల్లూరుజిల్లాలోని మేనకూరుసెజ్, శ్రీసిటీ వంటి ప్రాంతాల్లో అనేక పరిశ్రమాలు ఏర్పాటుకు కారణం దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని ఆయన పుణ్యమే నేడు లక్షలాది మంది ఉపాధి పొందుతున్నారని చెప్పారు. అదేవిధంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో కూడా అనేక పరిశ్రమలు రావడం జరిగిందన్నారు. ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8నెలలు గడిచిపోయినా నేటికి ఎలాంటి అభివృద్ధి లేదని, ఎక్కడ చూసినా అవినీతి మయంమైపోయిదన్నారు. రాష్ట్రంలో ఎక్కడెక్కడైతే పరిశ్రమలున్నాయో వాటి వద్దకు వెళ్లి దందాలు వసూలు చేయడం, కమీషన్ల కోసం బెదిరింపులకు పాల్పడటం వంటివి జరుగుతున్నాయన్నారు. దీంతో సదరు యజమానులు తమ పరిశ్రమలను మూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇసుక చూస్తూ నెల్లూరుజిల్లా నుంచి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారని దీంతో ఇసుక కొరత ఏర్పడుతుందని, తద్వారా భవన నిర్మాణ కార్మికులకు పనులు లేక అనేక అవస్థలు పడుతున్నారని చెప్పారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో కార్మికులకు చేతినిండా పని ఉండేదని ఎంతో సంతోషంగా జీవించేవారన్నారు. అధికారంలోకి వచ్చిన టీడీపీ కూటమి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని నేటికీ ఆఊసే లేదన్నారు. ఏదైనా అన్యాయం జరిగితే ప్రశ్నించేందుకు తాను ఉన్నానంటున్న డిప్యూటి సీఎం పవన్‌కల్యాణ్ రాష్ట్రంలో జరుగుతున్న ఇసుక మాఫియా, రౌడీయిజం ఇలా అనేక విధాలుగా అన్యాయాలు జరుగుతుంటే తాను మాత్రం తీర్థయాత్రలు చేసుకుంటూ ఉన్నారే తప్ప ప్రశ్నించిన దాఖలాలు లేవన్నారు. ఇకనైనా టీడీపీ కూటమి ప్రభుత్వం నేతలు రౌడీ రాజకీయాలు మానుకుని ప్రజా సంక్షేమం గురించి పట్టించుకోకపోతే రాబోయే రోజుల్లో తమ పార్టీ ట్రేడ్ యూనియన్ తరపున ప్రజా పోరాటాలు చేస్తామని, ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేని పక్షంలో ప్రజల పక్షాన నిలబడి ప్రజా ఉద్యమాన్ని చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

# శ్రీశైలంలో వైభవంగా మల్లన్న బ్రహ్మోత్సవాలు

**అంబరాన్ని తాకుతున్న గ్రామోత్సవ సందడి... స్వామిఅమ్మవార్లను దర్శించుకుని పులకించిన భక్తజనం...శ్రీగిరికి తరలివస్తున్న శివ స్వాములు, భక్తులు**

**శ్రీశైలం(దేవస్థానం) ఫిబ్రవరి 21 సూర్య న్యూస్ :** శ్రీశైల మహాక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా







కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవ కాంతులతో శ్రీగిరి కళకళలాడుతోంది. భ్రమరాంబికతో కలసి మల్లికార్జునుడు హంస వాహ నలపై దర్శనమివ్వగా స్వామి అమ్మవార్లను కనులారా దర్శించుకున్న భక్తులు పులకించి పోయారు. శ్రీగిరి క్షేత్రం భక్తుల శివనామస్మరణతో మారుమోగుతోంది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజు శుక్రవారం శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామిఅమ్మవార్లకు హంస వాహనసేవ నిర్వహించారు. అమ్మవారి ఆలయం సమీపంలోని అక్క మహాదేవి అలంకార మండపంలో హంస వాహనాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. ఆనంతరం స్వామిఅమ్మవార్ల ఉత్సవ మూర్తులను హంస వాహనంపై ఆశీనులను చేసి ఉభయదేవాలయాల ప్రధానార్చకులు, వేదపండితులు వేదమంత్రోచ్చరణ లతో ప్రత్యేక పూజా హారతులనిచ్చారు.






మంగళవాయిద్యాలు మారుమోగగా, భక్తుల శివనామస్మరణతో హంసవాహనాధీశులైన స్వామి అమ్మవార్లను ఆలయ ప్రదక్షిణ చేయించారు. అనంతరం పరివార దేవతా మూర్తులకు ప్రత్యేక కర్పూర నీరాజనాలు సమర్పించి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎమ్.శ్రీనివాసరావు గ్రామోత్సవానికి తరలించారు. గంగాధర మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి గంగాధర మండపం నుం నంది మండపం వరకు అక్కడి నుంచి బయలు వీరభద్రస్వామి ఆలయం వరకు గ్రామోత్సవం నిర్వహించారు. ఈ గ్రామోత్సవంలో నాదస్వరం, కోలాటం, చెక్కభజన, రాజభటులవేషాలు, కేరళ చండీమేళం, కొమ్ముకొయ్య నృత్యం, ముంబాయ్ డోల్ థేష్, విళక్కు, స్వాగత నృత్యం, వీరభద్రడోలు కునిత, జాంజ్ పథక్ ( కర్ణాటక డోలు) కాళికా నృత్యం, జానపద పగటి వేషాలు, నందికోలు సేవ, గౌరవనృత్యం, తప్పెటచిందు, బీరప్పడోలు, నందికోలసేవ, ఢమరుకం, చిడతలు, శంఖం, పిల్లనగ్రోవి, డోలు విన్యాసం, గిరిజన వెంచు నృత్యం తదితర కళారూపాలను గ్రామోత్సవానికి మరింత వన్నె తెచ్చాయి. హంస వాహనాధీశు లైన స్వామిఅమ్మవార్లను భక్తులు కనులారా దర్శించి ప్రత్యేక నీరాజనాలు సమర్పించారు.

**శ్రీశైలంలో నేడు:**-బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాల్గవరోజు శనివారం శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామి అమ్మవారులు మయూర వాహనంపై భక్తులకు దర్శనమివ్వనున్నారు. అలాగే ఉదయం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక దేవస్థానం, సాయంత్రం తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే శ్రీశైల మల్లన్నకు పట్టువస్త్రాలు సమర్పించనున్నారు.

## బాల్య వివాహాలకు విద్యార్థులు, ఉపాధ్యాయులు ర్యాలీ

**పెద్దకడబూరు ఫిబ్రవరి 21సూర్య న్యూస్** మండల పరిధిలో ని కల్లుకుంట గ్రామంలో విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో జెడ్పి హెచ్ఎస్



హైస్కూల్ విద్యార్థులు శుక్రవారం కల్లుకుంట బస్టాండ్ ఆవరణంలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ర్యాలీ పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది. కావున తల్లిదండ్రులు మేజర్ బాల్య వివాహాలకు దూరంగా ఉంచాలని అనంతరం జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు సాయిరామ్ మోహన్ మాట్లాడుతూ బాల్య వివాహాలు వచ్చే సమస్యలు నష్టాలు పూర్తిగా వివరించి చెప్పడం జరిగింది అంతేకాకుండా బాల్యవివాహాలు చట్ట రీత్యా నేరం అనే విషయాన్ని బస్టాండ్ ఆవరణంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిడి శశికళ, ఉమాదేవి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ శాఖలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు

# హెచ్ ఆర్ పాలసీ అమలు చేయాలి

**ఆలూరు (రూరల్) ఫిబ్రవరి 21 సూర్య న్యూస్:** హౌసింగ్ శాఖలో 19 ఏళ్లుగా ఔట్ సోర్సింగ్ విధానంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు హెచ్ ఆర్ పాలసీ ను అమలు



చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ శుక్రవారం ఆలూరు లో పత్తిపాడు ఎమ్మెల్యే రామాంజినేయులు ను కలసి విన్నవించారు. హౌసింగ్ శాఖలో వివిధ క్యాడర్లలో ఉన్న ఉద్యోగుల సేవలను పరిగణలోకి తీసుకొని కాంట్రాక్ట్ విధానం లోకి మార్పు చేయాలని కోరారు. ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జె ఏ సీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దాస్, కార్యదర్శి ఆలీ ,గంగమ్మ, తిమన్న ,అంజలి,తిప్పన్న,నాయుడు ,హుస్సేన్ భాష,మల్లికార్జున,రాఘవేంద్ర కుమార్,విజయ్ కుమార్,శివ,ప్రభాకర్ పాల్గొన్నారు.

# రక్త దానం పై వ్యాసరచన పోటీలు

**ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయొచ్చు :ఎస్సై సురేష్**

**గుత్తి ఫిబ్రవరి 21 సూర్య న్యూస్ :** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల నందు రెడ్ ఫ్లస్ సంస్థ వ్యవస్థాపకుడు సయ్యద్ షేక్షావలి ఆధ్వర్యంలో రక్తదానంపై వ్యాసరచన






పోటీలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుత్తి ఎస్ ఐ సురేష్ హాజరయ్యారు. ఎస్ ఐ సురేష్ మాట్లాడుతూ 18 సంవత్సరాల దాటిన యువతి, యువకులు, ప్రతి మూడు నెలలకోసారి స్వచ్ఛందంగా రక్తం ఇవ్వచ్చు, రక్తం ఇస్తే ఏమీ కాదు రక్తదానం చేయడం వల్ల బిపి, షుగరు, గుండెపోటు వచ్చే వ్యాధులు అవకాశం తగ్గుతాయని తెలిపారు. కార్యక్రమం అనంతరం వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్ అందజేశారు. కార్యక్రమానికి వచ్చిన అతిథులకు రెడ్ ఫ్లస్ సంస్థ ద్వారా గణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల హెచ్ఎం ఉషారాణి, రెడ్ ఫ్లస్ సంస్థ కార్యదర్శి షేక్ మాఫిర్, సభ్యులు ఖాజా మైనుద్దీన్, హరికృష్ణ, సాయి , అరుణ్, సోము, పాఠశాల సిబ్బంది సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని అందరు ఆర్డీవోలు మీ డివిజన్ పరిధిలోని రీసర్వేపై

# ప్రత్యేక సమావేశం నిర్వహించుకోవాలి

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**


**పుట్టపర్తి :** జిల్లాలోని అందరు ఆర్డీవోలు మీ డివిజన్ పరిధిలోని రీసర్వేపై ప్రత్యేక సమావేశం నిర్వహించుకోవాలి అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో రి సర్వే పై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, సంబంధిత ఆర్డీవోలు తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సమక్షంలోనే రీసర్వే చేపట్టాలి సంబంధిత రైతుతోపాటు, చుట్టుప్రక్కల రైతులను కూడా పిలవాలని సూచించారు. సర్వే ను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వెబ్ ల్యాండ్ రికార్డుల ప్రకారం రీ సర్వే ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం 6 గంటలకు రీ సర్వే ప్రక్రియ ఎలా జరుగుతుందో క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేయాలని ఏడి సర్వే ఆదేశించారు రీసర్వే సమస్యలను పరిష్కరించి అన్ని సమస్యలను పరిష్కరించాలి. రీసర్వే సమాచారాన్ని రైతులకు తెలియజేయాలి మరియు రీసర్వేను సరిగ్గా చేయాలి. రీసర్వే గ్రామాల పూర్తయిన తర్వాత అందరు ఆర్డివోలు RDOలు రీసర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. అందరు ఆర్డీవోలు, కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రాజమండ్రి రూరల్ ఏం ఎస్ ఎల్ పాయింట్ ఆకస్మిక తనిఖీ

**బియ్యం స్టాక్ కు సంబంధించి ప్రతి బస్తా 50 కేజీలు, గన్నీ బ్యాగు బరువు కాకుండా ఉండాలి**

**బఫర్ గోడౌన్ నుంచి వచ్చే స్టాక్ నిర్ధారణ చేసుకోవాలి :ఆర్డీవో కృష్ణ నాయక్**

**రాజమహేంద్రవరం (సిటీ) ఫిబ్రవరి 21సూర్య న్యూస్:** ఎం ఎస్ ఎల్ పాయింట్స్ నుంచి బియ్యం ప్రజా పంపిణీ కోసం సరఫరా చేస్తున్న దృష్ట్యా తూకం ఖచ్చితంగా ఉండేలా సరి చూసుకోవాలని రెవిన్యూ డివిజన్ అధికారి ఆర్ కృష్ణ నాయక్ స్పష్టం చేశారు. శుక్రవారం సాయంత్రం రూరల్ పరిధిలోని పౌర సరఫరాల ఎం ఎస్ ఎల్ పాయింట్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో కృష్ణ నాయక్ మాట్లాడుతూ, ఎం ఎస్ ఎల్ పాయింట్ వద్ద ఉన్న బియ్యం స్టాక్ కు సంబంధించి ప్రతి బస్తా 50 కేజీలు, గన్నీ బ్యాగు బరువు కాకుండా ఉండాలన్నారు. సాధారణంగా గన్ని బ్యాగు బరువు 580 గ్రాములు ఉంటుందని తెలిపారు. పరిశీలన సమయంలో కొన్ని బియ్యం బస్తాల బరువు 50 కేజీలు, 49.800 కేజీలు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఏం ఎస్ ఎల్ పాయింట్ నుంచి చౌక ధరల దుకాణాలకి పంపిణీ చేసే విధానం లో గన్ని బ్యాగు బరువు కాకుండా 50 కేజీలు ఉండాలని తెలిపారు. బఫర్ స్టాక్ గోడౌన్ నుంచి తీసుకుని వచ్చే సందర్భం లో సరి





చూసుకునే బాధ్యత ఎం ఎస్ ఎల్ పాయింట్ ఇంచార్జి దే అన్నారు. లోడ్ మొత్తం బరువును బట్టి స్టాక్ నమోదు చేయడం జరుగుతుందని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా రూరల్ తసీల్ధార్ కుమార్, ఎం ఎస్ ఎల్ పాయింట్ ఇంచార్జి డి టీ శ్రీనివాస్ , పౌర సరఫరాల సంస్థ అధికారులు సిబ్బంది ఉన్నారు.